www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 122 | శుక్రవారం | 28, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## 8 మంది ప్రాణాలు ముఖ్యమా..

# ఎన్నికల ప్రచారం ముఖ్యమా?

- రేవంత్ రెడ్డికి ఇక్కడికి వచ్చి చూసే టైం లేదు
- ఆంధ్ర ప్రభుత్వం కృష్ణ నీళ్లు తరలిస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు?
- శ్రీశైలం ఖాళీ అవుతుంటే ప్రభుత్వం నిద్రపోతున్నదా?
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నాలుగు ప్రాజెక్టులు కుప్పకూలాయి
- గత ప్రభుత్వానికి ఇప్పటి ఘటనలు ఏం సంబంధం?
- పని ప్రారంభించేటప్పుడు జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రిపోర్ట్ ఇచ్చిందా?
- ఆరు రోజుల్లో తట్టెడు మట్టి కూడా తీయలేదు
- మంత్రులు పొద్దున వస్తున్నారు సాయంత్రం పోతున్నారు.. ఇదేమైనా టూరిస్ట్ ప్లేసా
- ఎస్ఎల్బిసి టన్నెల్ వద్ద మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, హరీష్ రావు వ్యాఖ్యలు


హైదరాబాద్,ఫిబ్రవరి27(వార్త వేదిక సూర్య): సహాయక చర్యలు జరుగుతున్నాయనీ, కొద్ది రోజులు ఆగి వెళ్లాలని కేసీఆర్ సూచించారు. అందుకే ఇప్పటి దాకా సంయమనం పాటించాం. కానీ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది. ఆరు రోజుల్లో తట్టెడు మట్టి కూడా తీయలేదు. ఆరు రోజుల్లో 8 మంది ప్రాణాలు కాపా టంలో రాష్ట్ర ప్రభుత్వం చేసింది సున్నా పని. అందుకే మేము ఈరోజు ఇక్కడ ఏం జరుగుతుంది అని తెలుసుకునేందుకు వచ్చాం. బాధిత మిగతా 2లో..

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

- ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా నిలిచాం
- తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తా
- హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి27(వార్త వేదిక సూర్య): హైదరాబాద్‌లో హెచ్ సీఎల్ కేఆర్‌సీ క్యాంపస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ప్రతిరోజూ మేం బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంఒయుల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోంది. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.

కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని గర్వంగా చెబుతున్నా. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా నిలిచాం. మన దగ్గర అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయి. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను ముందు చెప్పినప్పుడు.. అది సాధ్యం కాదని కొందరు అన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు, కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు.మనం ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్ ను నంబర్ వన్‌గా చేశాక రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యాను ఫ్యాక్చరింగ్, అగ్రి




ప్రాసెసింగ్‌కు హబ్‌గా మారుస్తున్నాం.

ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట తెలంగాణ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి ఖచ్చితంగా తెలియదు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు మిగతా 2లో..



## యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని రాష్ట్ర గవర్నర్‌కు ఆహ్వానం

ఆహ్వాన పత్రికను అందజేసిన యాదగిరిగుట్ట కార్యనిర్వాణాధికారి భాస్కర్‌రావు

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి27 (వార్తవేదిక సూర్య): మార్చి1నుండి 11 వరకు ఈ యాదగిరి గుట్టలో జరిగే బ్రహ్మోత్సవాలకు విచ్చేయవలసిందిగా కోరుతూ యాదగిరిగుట్ట కార్యనిర్వాణాధికారి భాస్కర్‌రావు ఆహ్వాన పత్రికను గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఆయన నివాసంలో కలిసి అందజేసి బ్రహ్మోత్సవాలకు విచ్చేయవలసిందిగా ఆయన కోరారు.

## ఎమ్మార్ ప్రాపర్టీ కేసుల పరిష్కారానికి లీగల్ ఏజెన్సీ

- అభ్యర్థించిన బ్మార్ ప్రాపర్టీ బృందం
- సీఎం రేవంత్‌రెడ్డి అంగీకారం

హైదరాబాద్,ఫిబ్రవరి27(వార్త వేదిక సూర్య): వివిధ కేసులతో పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మార్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఎమ్మార్ వ్యవస్థాపకుడు, మిగతా 2లో..



## వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి నిధులు సమకూరుస్తాం

- వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీని దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతాం
- యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్ ను పరిరక్షించి పునరుద్ధరణ చేస్తాం
- యూనివర్సిటీ నూతన భవన నిర్మాణ ప్రదేశాలు, నమూనాలను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఫిబ్రవరి27(వార్త వేదిక సూర్య): దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీని తీర్చిదిద్దడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు మిగతా 2లో..




## ప్రధాని మోదీ డైరెక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి

- రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు
- బీజేపీ, కాంగ్రెస్ మధ్య దోస్తీ బట్టబయలైంది
- రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు ముఖ్యమా? కాంట్రాక్టర్లు ముఖ్యమా ?
- అహంకారానికి, కుటుంబ పాలనకు కేరాఫ్ అడ్రస్ ఎనుముల రేవంత్ రెడ్డి
- రాజ్యాంగేత శక్తులుగా రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు
- తిరుపతి రెడ్డికి కలెక్టర్ ఎందుకు ఎదురెళ్లి స్వాగతం చెబుతున్నారు?
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకరుల సమావేశం

హైదరాబాద్,ఫిబ్రవరి27(వార్త వేదిక సూర్య): ప్రధాని మోదీ డైరెక్షన్ లో సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్య మంత్రిగా వ్యవహరిస్తున్నారు ప్రతీ విషయంలో బీజేపీతో సీఎం రేవంత్ రెడ్డి కలిసి పనిచేస్తున్నారు. అహం కారానికి, కుటుంబ పాలనకు కేరాఫ్ అడ్రస్ ఎనుముల రేవంత్ రెడ్డి.

బీజేపీ నాయకులే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దగ్గరుండి కాపాడుతున్నారు. మేము వాస్తవాలు బయటపెట్టగానే బీజేపీ నాయకులు మమ్మల్నే విమర్శిస్తారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య భాగస్వామ్యం ఉంది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య దోస్తీ బట్టబయలైంది. ప్రధానిని కలిసిన తర్వాత కేసీఆర్, కేటీఆర్ పై కేసులు పెడతామని రేవంత్ రెడ్డి అంటున్నారు. లేనిపోని విషయాలు తెచ్చి మాకు అంటగడుతున్నారు.

కల్వకుంట్ల కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయడమే తప్పా సీఎంకు ఇంకో ఆలోచన లేదు. మిగతా 7లో..

## మా చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

- సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం
- మాపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే
- సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు
- సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్‌కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి




హైదరాబాద్,ఫిబ్రవరి27(వార్త వేదిక సూర్య): బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్‌లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు.

దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... సింగరేణి తో తమకు దశాబ్దాల మిగతా 7లో..



ఆర్జాల బావి వద్ద ఉన్న గోదాము వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూము వద్ద బ్యాలెట్ బాక్సుల భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

\- నల్లగొండ జిల్లా (వార్త వేదిక సూర్య)

## రేవంత్.. 'చీప్' మినిస్టర్‌గా మాట్లాడవద్దు

- రేవంత్ రెడ్డి ధన దాహం వల్లనే ప్రమాదంలో 8 మంది కార్మికులు
- పరిపాలనను పక్కనపెట్టి టైంపాస్
- కార్మికులను రక్షించాల్సింది పోయి బ్లేమ్ గేమ్
- రేవంత్ రెడ్డికి ఆర్థిక వ్యవస్థ గురించి అవగాహన లేదు
- ఢిల్లీలో రేవంత్ రెడ్డి చిట్ చాట్ పేరిట చేసిన చిల్లర వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్
- ఎస్ఎల్బిసి టన్నెల్ ప్రమాదంపైన రేవంత్ రెడ్డి చేసిన అడ్డగోలు వ్యాఖ్యల పైన మండిపడిన కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి27(వార్త వేదిక సూర్య): తన అసమర్థతను పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం పైన నెపం నెడుతున్నారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు ఉన్నది రేవంత్ రెడ్డి వ్యవహారం. జి ఎస్ ఐ, ఇంజనీరింగ్ నిపుణులు వంటి సంస్థలతో సంప్రదించకుండానే ఆగిపోయిన ప్రాజెక్టుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా, అవినీతి సొమ్ముల కోసం లాలూచీ పడి పాత యంత్రాలతో ప్రారంభించారు. కేవలం రేవంత్ రెడ్డి ధన దాహం వల్లనే ఈరోజు 8 మంది కార్మికులు మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

(మొదటి పేజీ తరువాయి)

కొందరికి అనుమానం వచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను కొద్దిరోజుల క్రితం ప్రారంభిం చుకున్నాం. మేం ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాలలో ఒకటైన బయో ఏషియాను నిర్వహించాం. ఇవాళ హెచ్‌సీఎల్‌లో ఉన్నాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 60 దేశాలలో ఆపరేట్ చేస్తోంది మరియు 2.2 లక్షల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు.

2007లో హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి అంచెలంచెలుగా హెచ్ సీఎల్ పెద్ద స్థాయికి ఎదిగింది. ఇవాళ 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో దాదాపు 5 వేల మందితో కేఆర్ సీలో ప్రపంచస్థాయి సదుపాయంతో హెచ్ సీఎల్ టెక్ హైదరాబాద్ లో గొప్ప పనులు చేస్తుంది.

## ఎమ్మార్ ప్రాపర్టీ కేసుల పరిష్కారానికి లీగల్ ఏజెన్సీ

(మొదటి పేజీ తరువాయి)

మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బర్, భారత్ లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, ఈ సమావేశంలో పాల్గొన్నారు.



2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్కు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్ లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్ కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ఛీఫ్ సెక్రెటరీ సారథ్యంలో అయిదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాకూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాల న్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్నంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో చీఫ్ సెక్రటరీ నేత్రుత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, వారి ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమోదించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ వారితో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు.

## రేవంత్.. 'చీఫ్' మినిస్టర్‌గా మాట్లాడవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదంలో చిక్కుకున్నారు. వారు బతికున్నారో లేదో అనే ఆందోళనకరమైన పరిస్థితి నెలకొని ఉంది దీనికి పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదే. రేవంత్ రెడ్డి కార్మికులను రక్షించాల్సింది పోయి బ్లేమ్ గేమ్ ప్రారంభించారు. దేవుడిచ్చిన ముఖ్యమంత్రి అవకాశాన్ని వాడుకొని ప్రజలకు మంచి చేయాల్సింది పోయి రాజకీయాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది కాబట్టి తెలంగాణకు మంచి జరిగేలా ప్రజలకు మంచి జరిగేలా వ్యవహరించాలని సూచిస్తున్నాను. ఛీఫ్ మినిస్టర్ గా మాట్లాడాలి కానీ ఒక చీప్ మినిస్టర్ గా మాట్లాడవద్దని రేవంత్ రెడ్డికి సూచిస్తున్నాను. రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాకనే రాష్ట్రంలో జరుగుతున్న మరణాలపైన ఇతరుల పేరును ప్రస్తావిస్తున్నారు. అధికారంలో తామే ఉన్నామన్నది మరిచిపోయి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు.

రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కావాల్సిన విచారణలు దర్యాప్తులు చేసుకోవచ్చు. కానీ కేవలం టైంపాస్ చేసేందుకు పరిపాలనను పక్కనపెట్టి చేతకాకనే ఇవన్నీ మాట్లాడుతున్నారు. అరచేతిలో స్వర్గం చూపించేలా ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాకనే ప్రజల టెన్షన్ డైవర్షన్ కోసం ముఖ్యమంత్రి ఇవన్నీ మాట్లాడుతున్నారు. 15 నెలల నుంచి కేవలం ప్రజల అటెన్షన్ డైవర్షన్ పేరుతో ఆటలాడుతున్న రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టారు

రేవంత్ రెడ్డి అన్ని విషయాల్లో అబద్ధాలు ఆడుతున్నారు. రాష్ట్ర అప్పుల విషయంలో కూడా అబద్ధాలు ఆడుతున్నారు. 6500 కోట్లు కేవలం వడ్డీ లెక్క అయిపోతుందంటూ రాష్ట్ర ప్రజలను, దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. రేవంత్ రెడ్డికి ఆర్థిక వ్యవస్థ గురించి అవగాహన లేదు.

# 8 మంది ప్రాణాలు ముఖ్యమా.. ఎన్నికల ప్రచారం ముఖ్యమా?

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలను పరామర్శించటానికి వచ్చాము. అయినా మమ్మల్ని అడ్డుకున్నారు. ప్రజా ప్రతినిదులను అని చూడకుండా ఆపారు. అయినా మేము, మా సభ్యులు పోలీసులకు సహకరించాం. వివిధ బృందాల మధ్య సమన్వయం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఎవరు ఏం పని చేయాలి? ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయంలో డైరెక్షన్ లేకుండా ఉన్నారు.

ఆరు రోజుల వరకు డైరెక్షన్ ఇవ్వకుండా ప్రభుత్వం ఉండడం ఏమిటి? లోపల ఉన్న వాళ్ళ ప్రాణాలు ఏమైపోవాలి? ఏ రకంగా ముందుకు పోవాలని నిర్ణయం తీసుకోవడానికి ఆరు రోజులు పడుతుందా? మంత్రులు పొద్దున వస్తున్నారు సాయంత్రం పోతున్నారు. ఇదేమైనా టూరిస్ట్ ప్లేసా? హెలికాప్టర్లు వేసుకొని తిరుగుతున్నారు. హెలికాప్టర్లు వేసుకొని ఎన్నికల ప్రచారం పోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంతవరకు రాడు, డైరెక్షన్ లేదు. మంత్రిగారు రోజు పొద్దున వస్తుండు, సాయంత్రం పోతున్నాడు. ఇంతకంటే ముఖ్యమైన పని ఏముంటది రాష్ట్రంలో డైరెక్షన్ ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి లేదా?

ఇవ్వాలా అరో రోజు. ఇప్పటికీ కన్వేయర్ బెల్టు పనిచేయడం లేదు. దాన్ని రిపేర్ చేయడానికి ఆరు రోజులు పడుతుందా? గంటల్లో పూర్తి చేసే పని. కన్వేయర్ బెల్టు పనిచేస్తే లోపల ఉన్న శిథిలాలు వంటివి బయటకు తీసుకురావడానికి సాధ్యమైతది. టన్నెల్ బోర్ మెషిన్ యొక్క పార్ట్స్ చెల్లాచెదురుగా పడి ఉన్నాయన్నారు. అవి కట్ చేసి, తీసుకురావాలా వద్దా అని నిర్ణయించ డానికి నాలుగు రోజులు సమయం తీసుకున్నారు. ఆ నాలుగు రోజులు లోపల ఉన్న వాళ్ళ పరిస్థితి ఏమిటి?

అది కట్ చేయాలనీ తొందరగా నిర్ణయం తీసుకొని, ఫాస్ట్ గా డీ వాటరింగ్ చేసి, కన్వేయర్ బెల్ట్ ఓకే చేసి దాని ద్వారా అడ్డంకిగా ఉన్నవి బయటికి తేవాల్సి ఉండే. ఆరు రోజుల తర్వాత తట్టెడు మట్టి తెచ్చారు. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా?

సహాయక బృందాలు, కంపెనీ వారు, లేబరు, అధికారులు అందరితో మాట్లాడా. కన్వేయర్ బెల్టు ఎప్పటి వరకు అవుతుంది అని అడిగితే.. రెండు రోజులను ఒకరంటారు, ఉత్తం గారేమో రెండు రోజుల్లో మొత్తం ఆపరేషన్ అయిపోతుందంటాడు. ఆరు రోజులైనా కన్వేయర్ బెల్ట్ ఇప్పటికీ ఉపయోగంలోకి రాదు, బురద, డెబ్రిస్ ని బయటికి తీసుకురారు. ఎవరితోనైనా మాట్లాడే ప్రయత్నం చేస్తుంటే అడ్డుకుంటున్నారు.టన్నెల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తే అడ్డుకుంటున్నారు.

కాంగ్రెస్ నాయకులు టన్నెల్లోకి పోయినప్పుడు.. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశాము మాకు అనుమతి లేదా? బాధ్యత గల మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు వస్తే అడ్డు కుంటారా? ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. బాధగలిగే విషయం ఏమిటంటే, మేము బాధ్యతతో సంయమనంతో ఉంటే, రెస్క్యూ కొనసాగాలే ఎనిమిది మంది ప్రాణాలతో బయటకు రావాలని కోరుకుంటే.. కాంగ్రెస్ పార్టీ వాళ్లు రాజకీయాలు చేస్తున్నారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల టన్నెల్ కూలిందని ఉత్తంకుమార్ రెడ్డి ఇక్కడ కూర్చొని మాట్లాడుతున్నాడు. మాట్లాడడానికి సిగ్గుండాలి. గత ప్రభుత్వానికి ఇప్పటి ఘటనలు ఏం సంబంధం? పని ప్రారంభించేటప్పుడు జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రిపోర్ట్ ఇచ్చిందా? ఇస్తే అది బయట పెట్టండి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రాక్స్ మెకానిక్ పిలిచి వాళ్ళ ఒపినియన్ తీసుకున్నారా? ఉంటే ఆ రిపోర్టు బయట పెట్టండి. ఆదరా బాదరా ఆగమాగం చేసి ప్రాణాలు బలిగొన్నరు ప్రాజెక్టు కుప్పకూలిపోయే పరిస్థితి. గత ప్రభుత్వం పనే చేయలేదని ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతున్నాడు. చదువుకున్న వారు విజ్ఞానవంతులు మంత్రిగా ఉన్నారు రికార్డులు చూసుకోండి. 9 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ లో 3300 కోట్ల రూపాయల పని జరిగితే.. 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో 3900 కోట్ల రూపాయల పని ఈ ప్రాజెక్టులో జరిగింది. మీకంటే 600 కోట్ల రూపాయల పని మేము ఎక్కువగా చేసినం. రెండేళ్ల వరుసగా కరోనా వచ్చినా, 10,000 లీటర్ల సీపేజి వచ్చినా ఇబ్బందులు వచ్చినా కూడా దాదాపు 12 కిలోమీటర్ల టనల్ పూర్తి చేసాము. దిండి రిజర్వాయర్ ను, పెళ్లిపాక రిజర్వాయర్ ను ఈ ప్రాజెక్టులో భాగంగా ఉన్న వాటికి భూసేకరణ పూర్తి చేసి ఆ ప్రాజెక్టును 90% పూర్తి చేసాము. కానీ





మైకుల ముందు నోటికి వచ్చినట్టు గత ప్రభుత్వం పని చేయలేదని మాట్లాడుతాడు. మంత్రి జూపల్లి 5 కిలోమీ టర్లు మాత్రమే పనిచేసిన అంటడు. మా ప్రభుత్వంలో నేను నీళ్ల మంత్రిగా ఉన్నప్పుడు నాతో పాటు సహచర మంత్రిగా ఇదే టన్నెల్ కు నాతో వచ్చిండు. పార్టీ మార గానే ప్లేట్ ఫిరాయించి నాలుక మడత పెడుతున్నాడు. దివాలాకోరు దిగజారుడు రాజకీయాలు చేయకండి

చాలా విషయాలు మాట్లాడేది ఉంది. సమయం సందర్భం కాదని ఓపిక పడుతున్నాం. ఇప్పటికైనా సహాయక చర్యలు చేస్తున్న బృందాల మధ్య సమన్వయం తీసుకురండి. వేగంగా డెబ్రిస్ తీసే చర్యలు చేపట్టండి. నిపుణుల సలహాలు తీసుకోండి వేగవంతంగా చేయండి. ఆరు రోజులు అంటే ఎంత అమూల్యమైనవి. మంచినీళ్ల లేకుండా ఆహారం అందకుండా ఆక్సిజన్ లేకుండా వారి ప్రాణాలు ఏం కావాలి? ఆ దారుణమైన పరిస్థితిలో ఉన్న వారి స్థానంలో ఉండి ప్రభుత్వం ఆలోచించాలి.

కరోనా వచ్చినప్పుడు ఇతర రాష్ట్రాల వారిని ఎంతో బాగా చూసుకున్నారు. ట్రైన్ టికెట్లు ఇచ్చి భోజనాలు పెట్టి సొంత ఊళ్ళో పంపించారు. కానీ మీరు ప్రాణాలు తెగించి రాష్ట్రం కోసం ప్రాజెక్టులు కడుతున్న వారి ప్రాణాలను కాపాడటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. రేవంత్ రెడ్డికి ఇక్కడికి వచ్చి చూసే టైం లేదు. ఢిల్లీ కో కరీంనగర్ కో వెళ్లి మాట్లాడుతున్నాడు. హెలికాప్టర్ వేసుకుని ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నాడు మరొక మంత్రి హెలికాప్టర్ లేదని హైదరాబాదులో ఉన్నాడు.

హెలిక్యాప్టర్ దొరుకుతేనే ఇక్కడకు వస్తా అనే పరిస్థితి మంత్రి ఉత్తమ్ ది. ముఖ్యమంత్రికి మంత్రికి 8 మంది ప్రాణాలు ముఖ్యమా, ఎన్నికల ప్రచారం ముఖ్యమా? రేవంత్ రెడ్డి ఎందుకు ఇక్కడకు రావడం లేదు ఎందుకు డైరెక్షన్ ఇవ్వడం లేదు. ఎందుకు రేవంత్ రెడ్డి సమీక్షిం చడం లేదు? ఎందుకు ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పడం లేదు? ముఖ్యమైన ప్రాజెక్టు కుప్పకూలిపోతే పట్టించుకున్న పాపాన పోవడం లేదు ముఖ్యమంత్రి..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నాలుగు ప్రాజెక్టులు కుప్పకూలాయి. ఖమ్మం జిల్లాలో పెద్దవాగు కొట్టుకుపోయింది, సుంకిశాల కుప్ప కూలింది. పాల మూరు పథకంలోని వట్టెం పంప్ హౌస్ జలమయమైంది. ఇవాళ ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలింది. అసలు ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది? ఉన్న నీళ్లను కూడా కాపాడలేని దుస్థితి మీది. శ్రీశైలం మొత్తం ఖాళీగా కనిపిస్తున్నది.

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు తాగునీరు దీనిపైన ఆధారపడి ఉంటుంది. మొత్తం శ్రీశైలం ఖాళీ అవుతుంటే ప్రభుత్వం నిద్రపోతున్నదా? చేతగానట్టు చేవ లేనట్టు ఈ ప్రభుత్వం ఎందుకు పనిచేస్తున్నది. ముచ్చుమరి నుంచి పోతిరెడ్డిపాడు నుంచి నీళ్లు తీసుకుపోతుంటే ఎందుకు చోద్యం చూస్తున్నారు. ఆపే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా? సాగర్ లోనూ నీళ్లు లేని పరిస్థితి. ఆరున్నర లక్షల ఎకరాల సాగరాయకట్టు ఉంది. రెండున్నర లక్షల 50 వేల ఎకరాలు మహబూబ్నగర్ లో ఉన్నది. దాదాపు పది లక్షల ఎకరాలు ఆయకట్టు ఆధారపడి ఉన్నది.

ఆంధ్ర ప్రభుత్వం కృష్ణ నీళ్లు తరలిస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? కె ఆర్ ఎం బి కి ఫిర్యాదు చేసి ఎందుకు అడ్డుకోవడం లేదు? టిఆర్ఎస్ పార్టీ ముళ్ళు కర్ర బట్టి పోలిస్తే తప్ప ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వదలడం లేదు. మొదటి కె ఆర్ ఎం బి మీటింగ్ లోనే ఒప్పుకొని వచ్చారు.సెక్షన్ 3 కింద నీటి పంపకాలు అయ్యేవరకు ప్రాజెక్టులు అప్పగించేది లేదు అని కేసిఆర్ గర్జించారు. మీరు నిర్ణయాన్ని వాపస్ తీసుకుంటున్నామని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. చంద్రబాబు గోదావరి నీళ్లను బనకచర్ల లింకు ద్వారా ఆంధ్రకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. నేను ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నిస్తే, నిలదీస్తే అప్పుడు మూడు రోజుల కింద బ్యాక్ డేట్ వేసి ఉత్తరం రాసిండు. రాష్ట్ర ప్రయోజనాలు మీకు పట్టవు, కుర్చీల కొట్లాట మీ మధ్య ఉంది. మొన్న కృష్ణా జలాలు కుడి కాల్వ ద్వారా రోజు 10 వేల క్యూసెక్కులు తరలిస్తున్నారని నేను మాట్లాడితే అప్పుడు ఛైర్మన్ వద్దకు వెళ్లిండు. రాష్ట్ర ప్రయోజనాలు, హక్కులు కాపాడడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది.

### ఎస్ ఎల్ బి సి రూపకల్పన చేయడమే ది లోప భూయిష్టం: నిరంజన్ రెడ్డి

వీలైనంత త్వరగా నీళ్లు రా వద్దనే ఉద్దేశంతోనే నాటి పాలకులు ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. నల్గొండ రైతాంగానికి నీళ్ళు రావాలని తెలంగాణ ప్రజలు బాగుపడాలని సంకల్పించింది కాదు. ఇదే విషయాన్ని కేసీఆర్ హరీష్ రావు చాలాసార్లు అసెంబ్లీలో చెప్పారు. ఎస్ ఎల్ బి సి రూపకల్పన చేయడమే లోప భూయిష్టం. పోతిరెడ్డిపాడు పనులు పూర్తి చేసి నీళ్లు తీసుకెళ్తున్నారు కానీ, ఎస్ ఎల్ బి సి పూర్తి చెయ్యలేదు. ఎస్ ఎల్ బి సి ఎన్నటికీ పొడవని ముచ్చట చేశారు.

2005 లో వై ఎస్ మొదలు పెట్టారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో కేసీఆర్ , హరీష్ రావు 11.5 మీటర్ల టన్నెల్, 60 కిలోమీటర్ల పై చిలుకు రెండేళ్లలో పూర్తి చేశారు. ఫలితానికి సిద్ధం చేసినం. అవసరం అయిన చోట ఆడిట్స్ పెట్టినం. నీళ్ళు ఇవ్వాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. సరైన జాగ్రతలు తీసుకోలేదు. 8 మంది సొరంగంలో ఇరుక్కోవడం బాధాకరం.

### ప్రభుత్వ నిర్లక్ష్యం : జగదీష్ రెడ్డి

ఆరు రోజులుగా చిక్కుకున్న వారి ఆచూకీ తెలియక పోవడం బాధాకరం. ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపి స్తున్నది. ఒత్తిడి వల్ల జరిగింది. సరైన నిపుణుల సలహాలు తీసుకోలేదు అంటున్నారు. మంత్రులు వస్తున్నారు ఫోటోలకు ఫోజులు ఇచ్చి పోతున్నారు. ఈరోజు మాత్రమే తట్టెడు మట్టి తీసుకువచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మేము సంయమనం పాటిస్తూ వచ్చాం.

# వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి నిధులు సమకూరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కావలసిన నిధులను సమకూరుస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ (కోటి ఉమెన్స్ కాలేజ్)ని సందర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్ ను పరిరక్షణ చేయడంతో పాటు పునరుద్ధరణ చేయడానికి కావలసిన నిధులను ప్రభుత్వం ఇస్తుందని వెల్లడించారు.

మహిళా విద్యార్థులకు కావలసిన తరగతి గదులు, ల్యాబ్స్, లైబ్రరీ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉండడానికి కావలసిన వసతి గృహాలు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం, అతిథి గృహం, ఆడిటోరియం, పరిపాలన విభాగానికి సంబంధించిన భవనాల నిర్మాణాలకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన భవన నిర్మాణ నమూనాలను తిలకించారు. ఇటీవల పునరుద్ధరణ చేసిన దర్బార్ మహల్ హెరిటేజ్ బిల్డింగును పరిశీలించారు. దర్బార్ మహల్ పై అంతస్తులో 1779 – 1947 మధ్య, హైదరాబాదులో పనిచేసిన 57 మంది బ్రిటిష్ రెసిడెంట్లకు సంబంధించిన చిత్రపటాలు, వారి పదవీ కాలంలో హైదరాబాద్ నగర రాజకీయ, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో చేసిన అభివృద్ధికి సంబంధించి ప్రదర్శించిన చిత్రపటాలను ఆసక్తిగా తిలకించారు.

పూర్వపు బ్రిటిష్ రెసిడెన్సికి సంబంధించిన చరిత్రను విజిటర్ మేనేజర్ సతీష్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సమగ్రంగా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో నూతనంగా నిర్వహించే భవనాలకు సంబంధించి రూపొందించిన నమూనాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఇంజనీరింగ్ అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వివరించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న గార్డెన్స్‌లో పచ్చదనాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు అందరిని ఆకట్టుకునే విధంగా మూసిని అనుసంధానం చేయడానికి తయారు చేసిన ప్రతిపాదనలను ఉప ముఖ్యమంత్రికి చూపించారు.

యూనివర్సిటీలో నూతనంగా నిర్మాణం చేసే భవనాలు రాబోయే తరాలకు వారసత్వ కట్టడాలుగా చరిత్రలో మిగిలిపోయే విధంగా ఉండాలని, ఆ విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పూజారి గౌతమి, తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి, యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ్, ప్రిన్సిపల్ లోక పావని తదితరులు పాల్గొన్నారు.

# శవాల మీద పేలాలు ఏరుకునే ప్రయత్నం

- సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నాం
- కృష్ణ బేసిన్‌లోని ప్రాజెక్ట్‌లను గత బీఆర్ఎస్ పాలకులు కావాలనే నిర్లక్ష్యం చేశారు
- దక్షిణ తెలంగాణ ప్రాజెక్ట్‌లు దశాబ్దకాలంగా గత ప్రభుత్వంలో వివక్షకు గురయ్యాయి
- ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ గురించి ప్రశ్నించే హక్కు, మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదు
- బీఆర్ఎస్ నేతలు శవాల మీద పేలాలు ఏరుకునే ప్రయత్నం చేస్తున్నారు
- గత ప్రభుత్వ తప్పిదాలకు మాపై అభాండాలు వేయడం సరికాదు
- బీఆర్ఎస్ ఎస్ఎల్బీసీ పూర్తి చేసి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదు
- మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి,ఫిబ్రవరి27(వార్త వేదిక సూర్య): కృష్ణ బేసిన్‌లోని సాగునీటి ప్రాజెక్ట్‌లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేసిందని, మళ్ళీ ఇప్పుడు వచ్చి మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మెఘారెడ్డి, ఎంపీ మల్లురవితో కలిసి మంత్రి జూపల్లి మీడియా సమావేశంలో మాట్లాడారు.



దక్షిణ తెలంగాణ వరప్రదాయిని లాంటి పాలమూరు–రంగారెడ్డి, ఎస్ఎల్బీసీ వంటి ప్రాజెక్ట్ లను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. కృష్ణ బేసిన్ లోని సాగునీటి ప్రాజెక్ట్ లను పూర్తి చేయాలనే చిత్తశుద్ధి గత ప్రభుత్వానికి లేదని, ఉద్దేశపూర్వకంగా ఈ ప్రాంత ప్రాజెక్ట్ లకు నిధులు కేటాయించకుండా పనులను పెండింగ్ పెట్టారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం వల్ల ప్రతి సంవత్సరం 100 టీఎంసీల నీటిని నిలువ చేసుకునే సామర్థ్యాన్ని దక్షిణ తెలంగాణ ప్రాజెక్ట్ లు కొల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మంజూరైన ప్రాజెక్ట్ లను నిర్లక్ష్యం చేసిన మాటా వాస్తవం కాదా? ,ఈ ప్రాంత ప్రాజెక్ట్ లను పూర్తి చేయకుండా.. దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరొస్తుందని పెండింగ్ లో పెట్టారా? అని అన్నారు

ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ గురించి ప్రశ్నించే హక్కు, మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్నారు. బీఆర్ఎస్ తొమిదన్నర ఏళ్ల తమ పాలనలో ఎందుకు ఎల్ఎల్బీసీ పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీని సందర్శించే నైతిక హక్కు హరీష్ రావు లాంటి బీఆర్ఎస్ నేతలకు లేదని స్పష్టం చేశారు.


అప్పుడే మీరు ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని బయటకు తెచ్చేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నామని, 11 సంస్థలకు చెందిన వివిధ రంగాల నిపుణుల పర్యవేక్షణలో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఇవాళ లేదా రేపటిలోగా సహాయక చర్యలు పూర్తి అవుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్ఎల్బీసీ సంఘటన స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించలేదని బీఆర్ఎస్ నేతలు చిలుక పలుకులు వల్లిస్తున్నారని, గతంలో కొండగట్టు బస్సు ప్రమాదం, పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ప్రమాదం, శ్రీశైలం పవర్ హౌజ్‌లో ప్రమాదాలు జరిగినప్పుడు కేసీఆర్ కనీసం బయటకు రాలేదని పేర్కొన్నారు.

ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ వయబుల్ కాదని, ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని గతంలో కేసీఆర్ మాట్లాడారని, కానీ కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్ నిర్వహణ, విద్యుత్ వినియోగానికి వేల కోట్ల రూపాయాలు ఖర్చువుతున్నాయని, దాంతో పొల్చుకుంటే ఎస్ఎల్బీసీ రూ. 4 వేల కోట్ల వ్యయంతో 20 టీఎంసీల నీటిని వాడుకుని 3 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చని, నీటిని పంపింగ్ చేయాల్సిన అవసరం లేదని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు మాను కోవాలని, శవ రాజకీయాలు చేయొద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183







# స్పందించే హృదయులు స్వచ్ఛంద సేవకులు

## వరల్డ్ ఎన్జీఓ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎన్జీవోలు

హైదారాబాద్, ఫిబ్రవరి27, వార్త వేదిక సూర్య: విపత్తులు, విపత్కర పరిస్థితులలో మాత్రమే కాకుండా రక్తదాన శిబిరాలు, జల సంరక్షణ, వన సంరక్షణ, సహజ వనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలతో నేటి తరమే కాకుండా భవిష్యత్ తరాలు కూడా బాగుండాలి అని నిరంతరం నిస్వార్థ సేవకు అంకితమైన స్వచ్ఛంద సంస్థలు గురించి ప్రపంచ స్థాయి లో మాట్లాడుకునే రోజు(ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం)ను విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో

ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం సందర్భంగా వివిధ సంస్థల సమ్మేళనం జరిగింది. అనంతరం పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు ప్రశంసనీయం అభినందనీయం అన్నారు. స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛంద సేవకులు అంటేనే స్పందించే హృదయం కలిగినవారని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ, టెక్కీ రైడ్, మమతల కోవెల మల్టీపర్పస్ హెల్పింగ్ హాండ్స్ కోపరేటివ్ సొసైటీ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, వీ ఫౌండేషన్, కామధేను వృక్ష సంరక్షణ అసోసియేషన్, ప్రైవేట్ హాస్పిటల్స్ బాధితుల సంఘం, పీఎంట్రిబుల్ ఎస్ ఆర్గనైజేషన్, స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ, మన ఫౌండేషన్ తదితర సంస్థలు పాల్గొనడం జరిగింది. సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ జగన్ గౌడ్ విశ్వేశ్వరాయ కాలనీ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి అమరనాథ్ యాదవ్ వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డాక్టర్ టి సురేందర్, కే మమత, డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ఎస్ రఘు, హరీష్ రెడ్డి, ఎస్ కృష్ణ, జి వైకుంఠ రెడ్డి, జి నరేందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, బి శివ శంకర్, రెడ్డి, టి రామచంద్ర వర్ధన్, కే సుభాష్, చంద్ర పవన్ కుమార్, డాక్టర్ చల్లా కోటయ్య, సుధారాణి కృష్ణంరాజు, బి సాకేత్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ వర్సిటీలో వీసీల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వేదికగా హార్టికల్చర్, వెటర్నరీ యూనివర్సిటీల వీసీలను సన్మానించు కోవడం సంతోషకరమైన విషయమని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం వర్సిటీ ఆడిటోరియంలో వైస్



ఛాన్సులర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానీ ఆధ్వర్యంలో వెటర్నరీ యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్గా నియమితులైన జ్ఞాన ప్రకాష్ ను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇలాంటి కార్యక్రమాలు యూనివర్సిటీలో చేయడం పది సంవత్సరాల తర్వాత చూడడం మొదటి సారి అని, మూడు యూనివర్సిటీల ఉపకులాధిపతులు ఒకే వేదికపై వచ్చి యూనివర్సిటీల సమస్యలపై సానుకూలంగా స్పందించి వాటి పురోగతికి కృషి చేయడానికి, ఈ వేదిక పునాది కావాలని అన్నారు. యూనివర్సిటీ పురోగతిలో మీ వెన్నంటి ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ అల్దాస్ జానయ్య, వెటర్నరీ వీసీ డాక్టర్ జ్ఞాన ప్రకాష్, హార్టికల్చర్ వీసీ డాక్టర్ రాజి రెడ్డి, రిజిస్టర్ విద్యాసాగర్, డీన్ నరేందర్ రెడ్డి ఉన్నారు.





## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

### - బీజేఎంసీ కమిషనర్ శరత్చంద్ర

గండిపేట్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య): గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు పడుతున్నామని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర వివరించారు.

గురువారం కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ విజ్ఞాన్ కాలేజ్, బైరాగిగూడ మైనారిటీ రెసిడెన్షియల్, బండ్లగూడ ఆర్డెంట్ కళాశాలలను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఏ ఇబ్బంది ఎదుర్కొన్న తమ తెలియజేయాలని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## అమావాస్య అన్నదానం

గండిపేట్,ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య): అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పదని మార్కండేయ నగర్ పోచమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు, నవోదయ యూత్ కమిటీ సభ్యులు అన్నారు. గురువారం అమావాస్య సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలోని పోచమ్మ ఆలయ అవరణలో కమిటీ, నవోదయ యూత్ కమిటీ అధ్వర్యంలో అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అన్నదానం స్వీకరించడానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పదని అన్నదానం ను చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుతం ఈ అమావాస్య నుండి అన్నదాన కార్యక్రమం ప్రారంభించాము అని తెలిపారు. ఇకపై ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ పరశురామ జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న యాదాద్రి జిల్లా జై గౌడ్ ఉద్యమ నాయకులు బత్తిని మహేష్ గౌడ్

యాదాద్రి, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య): కనుల పండుగగా మహాశివరాత్రి జాగర పూజా సందర్భంగా నార్కెట్ పల్లి చెరువుగట్టుకు పోటెత్తిన భక్తులు నార్కట్ పల్లి మండలంలోని చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంని గురువారం మహేష్ గౌడ్ దర్శించుకున్నారు. శ్రీ జడల రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బత్తిని మహేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలోని ప్రసిద్ధ శైవ క్షేత్రాల్లో ప్రత్యేకమైనది నల్లగొండ జిల్లా చెరువుగట్టులోని పార్వతీ సమేత జడల రామలింగేశ్వరాలయం. పరమ పవిత్ర క్షేత్రంగా భక్తుల నీరాజనాలందుకుంటోందని.

ఇక్కడి శివుడికి మొక్కితే ఎలాంటి బాధలైనా పోయి, ఆరోగ్యం ప్రాప్తిస్తుందని నమ్ముతారు. అందుకే ఈ క్షేత్రాన్ని ఆరోగ్యక్షేత్రంగా పిలుస్తారు. అమావాస్య రాత్రులు ఈ క్షేత్రంలో స్వామివారి సన్నిధిలో నిద్రిస్తే చీడపీడలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

అందుకే ఇక్కడ అమావాస్య సమయంలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. అలాంటి క్షేత్రం ఇటీవలే బ్రహ్మోత్సవాలను పూర్తి చేసుకుంది. ప్రతి ఏటా మాఘ శుద్ధ పంచమి నాటి నుంచి ఆరు రోజులపాటు ఇక్కడ జాతర నిర్వహిస్తారు. ఆ సమయంలో పెద్ద సంఖ్యలో శివసత్తులు ఇక్కడకు చేరుకుంటారు. అగ్ని గుండాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణ. రథ సప్తమి శివ కళ్యాణానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. లోక కల్యాణార్థం పరశురాముడు 108 క్షేత్రాల్లో స్వయంగా ప్రతిష్ఠించిన శివలింగాలలో ఇది చివరిదిగా ప్రతీతి. పశ్చిమాభిముఖంతో శివుడు కొలువై ఉండడం ఈ క్షేత్రం ప్రత్యేకత.

పూర్వం హైహయ వంశ మూల పురుషుడు, కార్తవీర్జార్జునుడు వేటకోసం దండకారణ్యానికి వెళతాడు. అవిశ్రాంతంగా వేటాడిన పిదప బడలికకు గురైన చక్రవర్తి సపరివారంగా సమీపంలోని జమదగ్ని ఆశ్రమానికి వెళతాడు. అప్పుడు జమదగ్ని మహర్షి తన దగ్గరున్న కామధేనువు సహాయంతో అందరికి భోజనాన్ని ఏర్పాటు చేస్తాడు. ఆ ధేనువు మహత్తును మహర్షి దగ్గర అడిగి తెలుసుకున్న కార్తవీర్యార్జునుడు తనకు ఆ ధేనువును ఇవ్వాలని అడుగుతాడు. అందుకు మహర్షి తిరస్కరించడంతో కోపోద్రిక్తుడైన కార్తవీర్యార్జునుడు, జమదగ్నిని సంహరించి కామధేనువును తీసుకువెళతాడు.

ఆ సమయంలో బయటకు వెళ్లి వచ్చిన పరశురాముడు జరిగిన విషయం తెలుసుకొని తన తండ్రిని చంపిన కార్తవీర్యార్జునుని పరశువు (గొడ్డలి)తో సంహరిస్తాడు. అంతేకాదు రాజులపై కోపంతో భూప్రదక్షిణం చేసి క్షత్రియ సంహారం చేస్తాడు. అనంతరం పాప



పరిహారార్థం దేశం నలుమూలలా 108 శివలింగాలను ప్రతిష్ఠించి, ఒక్కొక్క లింగం చెంత వేల సంవత్సరాలు తపస్సు చేసి, ఆ తపో ఫలాన్ని ఆ క్షేత్రానికి ధారపోసి మానవ కల్యాణానికి పాటుపడతాడు.

అలా చివరగా ప్రతిష్ఠించిన 108వ శివ లింగం వద్ద ఎంత తపస్సు చేసినా శివుడు ప్రత్యక్షం కాకపోవడంతో, కోపగించుకున్న పరశురాముడు తన గడ్డలితో శివలింగం ఊర్ధ్వభాగంపై ఒక దెబ్బ వేశాడు. అప్పుడు శివుడు ప్రత్యక్షమై, ఇంతకాలం నువ్వు తపస్సు చేసిన ప్రాంతం, ప్రముఖ శైవక్షేత్రంగా వెలుగొందుతుందని, కలియుగాంతం వరకు తానిక్కడే ఉండి భక్తులను అనుగ్రహిస్తుంటానని చెబుతారు. అనంతరం పరశురాముడు కూడా ఇక్కడే లింగాకృతి పొంది శివైక్యం పొందారని స్థల పురాణం చెబుతోంది.

మూడు గుండ్ల ఆకర్షణ ఆలయం పక్కనే మూడు గుండ్లు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణ. వాటిల్లో మొదటి రెండింటినీ ఎక్కి మూడో దాన్ని చేరితే అక్కడ ఓ శివలింగం దర్శనమిస్తుంది. అయితే ఈ రాళ్లను ఎక్కేదారి క్లిష్టంగా ఉంటుంది. రాయి నుంచి రాయిని చేరే మధ్యలో ఉండే సందు చాలా ఇరుకుగా ఒక బక్కపల్చటి మనిషి అతి కష్టం మీద దాటే దారిలా కనిపిస్తుంది. ఎంత శరీరం ఉన్నవారైనా శివ నామస్మరణచేస్తూ వెళితే అందులోనుంచి అవతలికి సులభంగా చేరగలగటం శివుని మహిమకు తార్కాణంగా చెబుతారు. అయితే ప్రసుత్తం మూడు గుండ్లపైకి అందరూ వెళ్లి దర్శనం చేసుకునేందుకు ఇనప మెట్లను ఇరువైపులా ఏర్పాటు చేశారు.

ఎల్లమ్మకు బోనాలు కొండపైకి కాలినడకన వెళ్లవచ్చు. మెట్ల దారిలో వెళ్లే భక్తులు కాలబైరవుని దర్శనం చేసుకుంటారు. అనంతరం కోనేరుకు చేరుకొని స్నానం చేసి భక్తులు ముడుపుల గట్టు వద్దకు వెళ్లి అక్కడి చెట్టుకింద చెక్కతో చేసిన స్వామి పాదుకలను తమ శరీరం మీద ఉంచుకుని మొక్కుతారు. అనంతరం రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని ఆంజనేయుడు, ఎల్లమ్మ, పరశురాములని దర్శించుకుంటారు. ఇక్కడ ఎల్లమ్మ దేవతకు బోనం తయారు చేసి నైవేద్యం సమర్పిస్తారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటారు. శివశక్తులు నాట్యాలు చేస్తుంటారు. అనంతరం భక్తులు గట్టు కింద ఉన్న పార్వతీ అమ్మవారిని దర్శనం చేసుకుంటారు. కోరికలు నెరవేరిన వారు పల్లకి సేవ, వాహన సేవ, కోడెలు కడతారు. త్వరలో శివరాత్రికి ఇక్కడ జరగనున్న విశేష పూజలకు ముస్తాబవుతోంది ఆలయం.

ఆ పేరెలా వచ్చిందంటే. రామలింగేశ్వరుని ఊర్ధ్వభాగాన పరశురాముడు గండ్ర గొడ్డలితో దెబ్బవేసిన చోట జడల వంటి రేఖలు ఉండటం వల్ల స్వామిని జడల రామలింగేశ్వరస్వామి అంటారు. చెరువు గట్టున ఉండటంతో చెరువుగట్టు జడల రామలింగేశ్వరాలయం అంటారు. కొండ దిగువన పార్వతీదేవి కొలువై ఉండటంతో పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంగా ప్రసిద్ధి కెక్కింది. కొండపై జడల రామలింగేశ్వరునికి 12వ శతాబ్దానికి చెందిన కాకతీయ గణపతిదేవ చక్రవర్తి గుహాలయాన్ని నిర్మించాడు. ఈ ఆలయంలో తొలి ఏకాదశినాడు, కార్తీక సోమవారాల్లో, పౌర్ణమి, మహాశివరాత్రి పర్వదినాలలో కడువైభవంగా ఉత్సవాలు జరుగుతుంటాయని అన్నారు






## హజ్రత్ బాబా దర్గా ఉర్సులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్, (వార్త వేదిక సూర్య): హజ్రత్ బాబా దర్గా ఉత్సవాలలో పాల్గొని ప్రార్థనలు చేయడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం గగన్పహాడ్ లోని దర్గా హజరత్ బాబా దర్గా ఉర్సు సందర్భంగా ఆయన దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది గగన్ పహాడ్ లోని దర్గా హజరత్ బాబా ఉర్సు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు వివరించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్న వితరణ కార్యక్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరికొండ వెంకటేష్, వికలాంగుల సమాఖ్య ప్రతినిధి మహబూబ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పి అండ్ టి కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసిన కాలనీ అసోసియేషన్ సభ్యులు

గండిపేట్, (వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి అండ్ టి కాలనీలో నీటి సమస్యలను పరిష్కరించాలని కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నదీమ్ జలమండలి డి ఈఈ యాదయ్యను కోరారు. ఈ




మేరకు అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన యాదగిరి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నదీమ్ మాట్లాడుతూ.. స్థానికంగా నీటి సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. సమస్యల పరిష్కారానికి పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరడంతో ఆయన సానుకూలత వ్యక్తం చేశారు. ఈ మేరకు అసోసియేషన్ సభ్యులు డిఈ ఈ యాదయ్య, కి ధన్యవాదాలు తెలిపారు.

## బిజేఎంసీ పి అండ్ టీ కాలనీలో సమస్యలను పరిష్కరించాలి

- కమిషనర్ను కోరిన మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్

గండిపేట్, (వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి అండ్ టి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేషన్ కమిషనర్ను మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ కోరారు. ఈ మేరకు కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలసి ఆయన కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.



అందులో ప్రధానంగా హైమాస్ట్ లైట్లు సమస్య కారణంగా రాత్రి వేళల్లో చీకటి నెలకొంటుందని అన్నారు. దీంతో ప్రమాదాలు తీవ్రంగా మారాయన్నారు. అంతే కాకుండా దోమల విజురు మన మున్సిపాలిటీలో తీవ్రమైందని దీంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ మేరకు కమిషనర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు పలు మసీదుల వద్ద రంజాన్ వేడుకలను పురస్కరించుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలని కమిషనర్ను కోరినట్లు తెలిపారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలత వ్యక్తం చేశారని మాజీ కార్పొరేటర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాజా, కోఆప్షన్ సభ్యులు రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడ అమవాస్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య): సోమాజిగూడ డివిజన్ అమీర్పేట్ బిగ్ బజార్‌లోని వాసవి ట్రస్ట్ వారి అద్వరయంలో అమవాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ... నాన్ను ఈ కార్యక్రమానికి అహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉందాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి ట్రస్ట్ కమిటీ నేతలు, స్థానిక కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY










# యాదాద్రిలో వైభవంగా రథోత్సవ వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** యాదగిరిగుట్ట అనుబంధ ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం శివాలయంలో నిత్యహవనములు, శివపంచాక్షరీ జపములు, నందీశ్వర పారాయణములు, పంచసూక్త పఠనములు, మూలమంత్ర జపములు, వివిధ పారాయణములు పారాయణీకులు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరము ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు లక్ష బిల్వార్చన కార్యక్రమమును యజ్ఞబ్రహ్మ ఆధ్వర్యములో ఆలయ సిద్ధాంతి, ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, పారాయణీకులు, పురోహితులు అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, కార్యనిర్వహణాధికారి, ఎ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

లక్ష బిల్వార్చన ప్రత్యేకత బిల్వవృక్షము సాక్షాత్తు శివ స్వరూపం, మహాశివునికి అత్యంత ప్రీతికరమైన దళం బిల్వ దళం అందుకే బిల్వాన్ని శివేష్ట అని అంటారు. బిల్వ పత్రాలు త్రిశిఖలా ఉంటాయి. మూడు ఆకులతో ఉన్నందున త్రిశూలానికి సంకేతమని ఆర్యోక్తి. బిల్వ పత్రముతో పూజిస్తే శివుడు త్వరగా అనుగ్రహిస్తాడని, పూజలో ఎంత ఎక్కువ బిల్వ పత్రాలు వాడితే అంత ఎక్కువ కరుణా కటాక్షాలు ప్రసాదిస్తాడని, మోక్షం కూడా ప్రాప్తిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సాయంత్రం స్వామి వారి, అమ్మవారల రథోత్సవ వేడుక అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు దర్శించుకున్నారు.

# న్యాయవాదుల నియంత్రణకే అడ్వకేట్ అమెండ్మెంట్ బిల్-2025

## ఆల్ ఇండియా లాయర్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి



**రామన్నపేట,ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అడ్వకేట్ ఎమెండ్మెంట్ బిల్లు 2025' బిల్లు పూర్తిగా అడ్వకేట్ల హక్కులను హరించే విధంగా ఉండడమే గాక న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని తీసివేసే విధంగా ఉందిఅని, గురువారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు)రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు కేంద్ర ప్రభుత్వం అడ్వకేట్లను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటూ, న్యాయ వ్యవస్థను నియంత్రించే ప్రయత్నంగా దీనిని చూస్తున్నారని అన్నారు.

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్లుగా ముగ్గురు కేంద్ర ప్రభుత్వం నియమించేవారు ఉండాలనే సవరణ బార్ కౌన్సిల్ పైన కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ కిందకే వస్తుంది. కేంద్ర ప్రభుత్వం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు సదరు చట్టంలోని నిబంధనలకు సంబంధించిన నియమాలను అమలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వవచ్చును అనే సవరణ కూడా బార్ కౌన్సిల్ మీద కేంద్ర ప్రభుత్వ పెత్తనం కిందకే వస్తుంది. అభ్యంతరకర మనీ ఆయన అన్నారు.

ఎవరైనా అడ్వకేట్కి మూడేళ్ళ శిక్ష పడి, హైకోర్టు గానీ సుప్రీంకోర్టు గానీ శిక్షను ఖరారు చేసినట్లయితే అతని బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు అవుతుంది అనే సవరణ చాలా కఠినంగా ఉంది. ఇంతటి కఠిన నిబంధన ఇతర వృత్తులలో ఉన్నవారికి గానీ, రాజకీయ నాయకులకు గానీ లేకపోవడం గమనార్హం.

అలాగే ఏ అడ్వకేట్ అయినా మూడేళ్ళ శిక్ష ఉన్న నేరాలలో శిక్ష పడినా లేదా విచారణ ఎదుర్కొంటున్నా, అతను బార్ కౌన్సిల్ మెంబరుగా పోటీ చేయడానికి అనర్హుడు అనే సవరణ అభ్యర్థుల పైన తప్పుడు కేసులు బనాయించడానికి అవకాశం కల్పించేదిగా ఉంది. ఇది బార్ కౌన్సిల్ ఎన్నికలలో హింసకు దారి తీస్తుంది. అడ్వకేట్స్ కోర్టులు బాయ్కాట్ చేయడం, కోర్టు వర్క్ చేయకుండా దూరంగా ఉండటం వంటివి చేయకూడదు అనే సవరణ పూర్తిగా అడ్వకేట్ల హక్కులకు భంగకరం, ప్రజాస్వామ్య విరుద్ధ మనీ ఆయన అన్నారు రాబోయే కాలంలో అడ్వకేట్లకు విరుద్ధంగా ఉన్నటువంటి వాటిని వెంటనే తీసేయకపోతే ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామనీ ఆయన అన్నారు.

ఈకార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య, పాల్వంచ జగితయ్య తడక మోహన్ సహాయ కార్యదర్శి బొల్లేపల్లి జీసస్ శ్రీనివాస్ కుమార్ చింతల రాజశేఖర్ రెడ్డి కోశాధికారి బొడ్డు కిషన్ జిల్లా కమిటీ సభ్యులు నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

## మున్సిపల్ కార్యాలయం అకస్మిక తనిఖీ :యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):**
మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మున్సిపాలిటీలో పరిధిలో ఉన్న టాక్స్ కలెక్షన్ ఇప్పటివరకు ఎంత జరిగిందని, 49% పూర్తయిం



దని మున్సిపల్ కమిషనర్ తెలుపగా ,టాక్స్ కలెక్షన్ డిమాండ్ సమయానికి నోటీసులు జారీ చేస్తున్నారా లేదా అని అడిగి టాక్స్ కలెక్షన్ స్పీడ్ అప్ చేయాలని కమిషనర్ ను ఆదేశించారు.

వార్డ్ ఆఫీసర్లు ప్రతిరోజు ఎంత టాక్స్ కలెక్షన్ చేస్తున్నరని కలక్షన్ చేసిన డబ్బును బ్యాంకులో జమ చేస్తున్నారా లేదా అని తెలుసుకొని ఎప్పటికపుడు బ్యాంకులో జమ చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ మున్సిపాలిటీలో ఉందా లేదా అని తెలుసుకున్నారు. ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్త వేరు చేసి సేకరిస్తున్నారా లేదా అని అడిగి ప్రజలకు తడి పొడి చెత్త వేరు చేసేలా అవగాహన కల్పించాలన్నారు.

మున్సిపాలిటీలో నర్సరీలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఉన్నాయా లేదా అని తెలుసుకొని నర్సరీ టార్గెట్ ఎంత అని అడిగి తెలుసుకున్నారు.

టి యు ఎఫ్ ఐ డి సి పనులకు సంబంధించి పనులు ఎలా జరుగుతున్నాయి.

పార్క్ పనులు పూర్తి అయిందా అని తెల్సుకుని పనులు పెండింగ్ లో ఉన్నాయి అని తెలుపగా ఎస్ ఈ పబ్లిక్ హెల్త్ తో ఫోన్లో మాట్లాడి వెంటనే రీటెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హెచ్ఎండిఏ కి సంబంధించిన లె ఔట్స్ రిజిస్ట్రేషన్ మెయింటైన్ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన్నారు. స్థానిక బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో అక్రమ లేఔట్లతో ఫామ్హౌస్ నిర్మించారని, ప్రభుత్వం అనుమతి లేదని, మున్సిపాలిటీకి పది శాతం భూమిని ఇవ్వలేదని స్థానిక నాయకుడు కొంక లక్ష్మీనారాయణ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు . వెంటనే కలెక్టర్ స్పందిస్తూ అక్రమ లేఔట్లపై కఠిన చర్యలు చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టరీత్య చర్య తీసుకోవాలని, ఆ భూమిలో బోర్డు నాటాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు .

మున్సిపాలిటి పరిధిలోని పద్మా నగర్ కాలనీలోని ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పబ్లిక్ టాయిలెట్స్



ప్రజలకు అందుబాటులో వినియోగంలోకి తీసుకురావాలని , మరల వచ్చినప్పుడు దాన్ని పరిశీలిస్తానని తెలిపారు .

మున్సిపాలిటీలో గ్రీన్ బడ్జెట్ సరిపోను ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉండకుండా LRS అప్లికేషన్స్ , బిల్డింగ్ పర్మిషన్స్ త్వరగా పూర్తి చేయాలనీ కమిషనర్ ను ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం వార్డులలో శానిటేషన్ తప్పకుండా చేయాలనీ, వార్డులన్ని పరిశుభ్రంగా ఉంచాలని ,సిబ్బంది అందరు కూడా వార్డు లలో ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు తెలియ చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి తహసిల్దార్ నాగేశ్వరరావు, అధికారులు రాజేష్ ,ఆదిత్య, వార్డ్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# మహాశివుని అనుగ్రహంతో సుద్దాల గ్రామ ప్రజలందరు సుభిక్షంగా వర్ధిల్లాలి

**గుండాల, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):**
సుద్దాల శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆలయ కమిటీ చైర్మన్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గూడ రాజాబోస్ గౌడ్ దంపతులు మరియు ఎంబీబీఎస్ ఎండి డాక్టర్ నెప్రలాజిస్ట్ బత్తిని గాంగదర్ హారతి గౌడ్ దంపతులు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియపరచిన ఆలయ కమిటీ చైర్మన్ రిటర్డ్ ప్రదోనపాధ్యాలు గూడ రాజబోస్ గౌడ్ కనుల పండుగగా మహాశివరాత్రి జాగర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు శివభక్తులు యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామంలో శివరాత్రి పూజా కార్యక్రమం శశ్రోత్తంగా బ్రహ్మండంగా నిర్వహించారు ఆలయ కమిటీ మరియు భక్తులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో అనేక సంఖ్యలో పాల్గొన్న ప్రత్యక్ష శివ అభిషేకం లో పాల్గొని భక్తిపార్వశం పొందారు ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన శివరాత్రి రోజు స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నందుకు జన్మ ధన్యం అయిందని సంతోషం వ్యక్తం చేశారు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు భజన కార్యక్రమాలు పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను పొందామని తెలిపారు పూజా కార్యక్రమంలో స్వామి వారికి ఇష్టమైన పూలు పండ్లు అభిషేక ద్రవ్యాలు సమర్పించి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ కమిటీ పలువురు భక్తుల భజన పాటలు వివిధ కార్యక్ర




మాలు భక్తులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గూడ రాజబోస్ గౌడ్ మాట్లాడుతూ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఆధునిక జీవనశైలికి ఆధ్యాత్మిక చింతన



ఉండాలని తద్వారా మానవాళి మానసిక ప్రశాంతతను పొందగలుగుతారని తెలియజేశారు.



# వీరమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

**మోత్కూరు, ఫిబ్రవరి 27( వార్త వేదికసూర్య):** మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పల్లపు వీరమ్మ గురువారం మృతి చెందారు. ఆమె భౌతికాయానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ఏ.పి.ఐ.సి మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంచర్ల యాదగిరి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ ,గ్రామశాఖ అధ్యక్షులు తిప్పల రాయప్ప ,మాజీ ఎంపిటిసి డాక్టర్ లక్ష్మణ చారి, గుండు యాదగిరి ,గనగాని రమేష్ ,బందేల నవీన్ ,పల్లపుమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**చిట్యాల, ఫిబ్రవరి 27(వార్త వేదిక):**



కుటుంబ కలహాలతో విరక్తి చేసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉడుగు శ్యాం సుందర్ తండ్రి యాదయ్య, వయస్సు 29, కులం గౌడ్, సంవత్సరాలు గల వ్యక్తికి గత కొంత కాలంగా మద్యానికి బానిసై తన భార్య, తల్లితో తరచూ గొడవ పడుతూ కుటుంబ కలహాల వల్ల జీవితం మీద విరక్తి చెంది బుదవారం సాయంత్రం 05:00 గంటల ప్రాంతంలో ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కి ఉరి వేసుకుని చనిపోయినట్టు మృతుడి తల్లి పూలమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ ఎన్.ధర్మ తెలిపారు.

# పోచమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**మోత్కూరు, ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎడ్ల పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న




స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం నాడు ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ ఏ. పి.ఐ.సి డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంచర్ల యాదగిరి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య ,మాజీ సర్పంచ్ మరిపల్లి యాదయ్య ,మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్ ,గ్రామ శాఖ అధ్యక్షులు అంతటి వెంకన్న, సీనియర్ నాయకులు బద్దంసత్తిరెడ్డి కొంపెల్లి గోరయ్య ముక్కెర్ల మహేష్ నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 27-02-2025, గురువారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 23,20,733 /-**

**శ్రీ స్వామి వారికి 770 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 38,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 54,000/- |
| కైంకర్యములు | - | 1,100/- |
| సుప్రభాతం. | - | 19,500/- |
| బ్రేక్ దర్శనం. | - | 99,300/- |
| వ్రతాలు | - | 53,600/- |
| వాహన పూజలు | - | 5,500/- |
| VIP దర్శనం | - | 1,95,000/- |
| ప్రచారశాఖ | - | 18,000/- |
| పాతగుట్ట | - | 9,960/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,97,500 /- |
| యాదఋషి నిలయం | - | 42,452/- |
| సువర్ణ పుష్పార్చన | - | 42,200/- |
| శివాలయం | - | 33,748/- |
| శాశ్వత పూజలు. | - | 15,000 /- |
| పుష్కరణి | - | 700/- |
| ప్రసాదవిక్రయం | - | 10,17,100/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 13,675/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 4,61,596/- |
| ఇతరములు | - | Nill |








## ముషిపట్లలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**మోత్కూరు ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం ముషిపట్ల గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి పల్లకిలో ఎత్తుకొని భక్తులు అగ్గిగుండాలలో నడిచారు కళ్యాణోత్సవాలలో భాగంగా అర్చకులు ప్రదీప్ శర్మ, సందీప్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి తాళి కట్టే క్రమంలో తాళిబొట్టును భక్తులకు చూపిస్తూ కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు..అనంతరం గ్రామస్తుల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైళ్ల విజయ నర్సిరెడ్డి, గ్రామస్తులు మెరుగు రాజశేఖర్,సైదులు, మడిగే శేఖర్ గనగాని నర్సింహ్మ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆఫీస్‌లో ఇన్సూరెన్సు బాండ్ల పంపిణి జరుగును



**ఆత్మకూర్ (ఎమ్) ఫిబ్రవరి 28 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రం లో గౌడ సంఘం తరపున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా మరియు కల్లుగీత కార్మిక సంఘం ఆత్మకూరు మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ సహకారంతో పర్సనల్ యాక్సిడెంట్ గ్రూప్ పాలసీ మన గౌడ సభ్యులకు చేయించడం జరిగింది.ఇట్టి పాలసీకి సంబంధించిన ఇన్సూరెన్స్ బాండ్స్ 01/03/ 2025 శనివారం రోజున మధ్యాహ్నం 12 - 00 గంటలకు మన గౌడ సంఘం ఆఫీసులో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములుగౌడ్,కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా డైరెక్టర్ డాక్టర్ అతికం గిరి,ప్రతినిధి నాతి గణేష్ సమక్షంలో సభ్యులందరికీ పాలసీ బాండు పేపర్లు ఇవ్వడం జరుగుతుంది .కావున పాలసీ చేశిన వారు హాజరు కావలసిందిగా గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్ కోరడం జరిగింది.

## ఓటింగ్ ప్రచారంలో యుటిఎఫ్ ముందంజ

**మోత్కూరు, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నల్లగొండ, వరంగల్ , ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా యుటిఎఫ్



పక్షాన సమాచారం కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని తమ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను చైతన్యం పర్చారు మోత్కూరు లో 70 మంది ఓటర్లకు 67 మంది నమోదు చేసుకున్నారని యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దర్శనం వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు . అత్యధికంగా ఉపాధ్యాయుల ఓటు నమోదు చేసుకున్న ఓటర్లకు తమ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్.నాయకులు అక్కినపల్లి వెంకటచారి ఆర్.సోమయ్య , సీపీఎం జిల్లా నాయకులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, మండల నాయకులు, కురిమేటి యాదయ్య, రాచకొండ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటింగ్‌లో మోత్కూరులో 95% నమోదు

**మోత్కూరు,ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నల్లగొండ, వరంగల్ , ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రం 132 లో మండల వ్యాప్తంగా 70 మంది ఓటర్లకు 67 మంది ఓట్లు పోలయ్యాయని ..95% పోలింగ్




నమోదు అయ్యిందని తహశీల్దార్ రాం ప్రసాద్ తెలిపారు.

ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరగగా ఎలాంటి అవాంఛనీయ చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు స్థానిక ఎస్.ఐ నాగరాజు ఏర్పాటు చేశారు.

### జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలు వారికి కేటాయించేలా

# ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవ చూపాలి

### - గుండు వెంకటనర్సు డిమాండ్




**మోత్కూరు ఫిబ్రవరి 27( వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్ల బావికి వెళ్లే రోడ్డులో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 161 లో ఏకరన్నార భూమిని గత ప్రభుత్వం సర్వే చేయించి జర్నలిస్టులకు ఒక్కరికి 121 గజాల చొప్పున ఇంటి స్థలం కేటాయిస్తూ, వారికి అధికారికంగా పట్టాలు ఇచ్చినప్పటికీ కొన్ని సమస్యల కారణంగా అట్టి స్థలాలు జర్నలిస్టులకు నేటికీ అందకపోవడంతో వారు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. బుధవారం ఆయన మోత్కూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాలకులు చొరవ చూపకపోవడం శోచనీయమని విమర్శించారు. ఎలాంటి వేతనాలు లేకుండా పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి మంజూరైన ఇండ్ల స్థలాల విషయంలో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి జర్నలిస్టులకు ప్లాట్లను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ చొరవ తీసుకొని సమస్య పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనేక ప్రజా ఉద్యమాలలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో పనిచేసేలా వారికి ఆరోగ్య శ్రీ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టి, అర్హులైన చిన్న, పెద్ద తేడా లేకుండా పత్రికలు లేకుండా జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ల కార్డులను వెంటనే మంజూరు చేయ్యాలని ప్రభుత్వాన్ని పదవీరమణ చేసిన జర్నలిస్టులకు కేరళ, తమిళనాడు రాష్ట్రాల తరహాలో పింఛన్ పథకం ప్రవేశ పెట్టాలని, ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పసునూరి చంద్రా రెడ్డి, పానుగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి రథం ఊరేగింపు




**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్ల వీరభద్రేశ్వర స్వామి వారి రథోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. పూలతో అందంగా అలంకరించిన రథంపై స్వామివారిని ప్రతిష్టించి ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ఊరేగించారు. అనంతరము దేవాలయ ఆవరణలో నక్క శ్రీనివాస్ -గీత దంపతులు , నక్క శివకుమార్ సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ప్రజలు ,మహిళలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో 101 యూత్ అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు చేరాల సుధీర్, ఉపాధ్యక్షులు దొడ్డమోని సురేష్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి వంగూరి సతీష్ ,సహాయ కార్యదర్శి చేరాల లింగస్వామి, కోశాధికారి వంగూరి శివ శంకర్, క్రీడల కార్యదర్శి దొడ్డమోని దినేష్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శులు బాలమైసి నవీన్, గౌరవ సభ్యులు పూప్పాల రవి ,వంగూరి క్రాంతి కుమార్, కట్కూరి లింగస్వామి, చేరాల నవీన్, చేరాల కిరణ్ కుమార్, చెక్క శ్రీకాంత్, వంగూరి రాము , చేరాల విక్రం, వంగూరి రాజ్ కుమార్, చేరాల నరేష్, వంగూరి బాలరాజు ,కస్తూరి అనిల్, ధనమోని విజయ్ ,గునిగంటి శేఖర్, దొడ్డమోని వంశీ,పుప్పాల ప్రవీణ్,చేరాల శ్రీకాంత్,ధనమోని శివ, దామెర స్వామి, చేరాల నిఖిల్, చేరాల మహేందర్, వంగూరి అరుణ్, దామెర శివ, అనిల్,గాండ్ల సన్నీ, పుప్తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పలగట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**చేరుపల్లి వంశస్థులచే ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం**



**గట్టుప్పల,ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో మహా శివరాత్రి ఉత్సవాల వేడుకలు పలు దేవాలయల్లో ఘనంగా నిర్వహించారు, ఉప్పలగట్టు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో చేరుపల్లి వంశస్థులచే ఘనంగా రుద్రాభిషేకం యజ్ఞ హెూమం ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి చేరుపల్లి భాస్కర్ ,చేరుపల్లి సతయ్య, గణేష్, వెంకటేశం ,చంద్రమోలీ ,స్వామి, శ్రీకాంత్, ప్రసాద్, జగన్నాధం, వెంకటేశం ,గంగాధర్ ,సంతోష్, యాదయ్య, బుచ్చయ్య, మార్కండేయ, జనార్ధన్ , శ్రీను, చంద్రశేఖర్, శ్రవణ్ ,మల్లికార్జున, వినోద్, నరేష్, నవీన్, రాఘవేంద్ర ,సోహన్, చేరుపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## తుంగతుర్తి అసెంబ్లీ ఎమ్మెల్సీ ఓట్ల మండలాల వారీగా వివరాలు

**మోత్కూరు,ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయుల ఎన్నికలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 379 మంది ఓటర్లకు 364 ఓట్లు పోలైయ్యాయి 15 మంది నమోదు కాలేదని అధికారులు వెల్లడించారు ఆయా మండలాలలో నాగారం లో 23మందికి 23 మోత్కూరు 70 మందికి 67శాలిగౌరారం 65 మందికి 60 అర్వపల్లి 23 మందికి 22 తిరుమలగిరి 59 మందికి 56 నూతనకల్ 39మందికి 39 మద్దిరాల 29 మందికి 29 తుంగతుర్తి 53 మందికి 51 అడ్డగూడూరు 18 మందికి 17 మంది ఓట్లు నమోదైనట్లు తెలిపారు.





## పన్నులు 100% వసూలు చేయాలి

### - మున్సిపల్ కమీషనర్


**మోత్కూరు, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** మార్చి 31తో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున మున్సిపల్‌లో 100% ఇంటి , నల్లా పనులు వసూలు చేయాలని మున్సిపల్ కమీషనర్ కె.సతీష్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం నాడు మున్సిపల్ కార్యాలయంలో ఆయన వార్డు, ఆఫీసర్లు, మంచినీటి సరఫరా,,, రెవిన్యూ సిబ్బందితో మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సమీస్తునందున యాక్షన్ ప్లాన్ తయారుచేసి పట్టణంలో నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు అదేవిధంగా పట్టణ ప్రజలు నీటిని వృధా చేయకుండా అవసరమైన మేరకు వాడుకోవాలని సూచించారు ఎక్కడైనా నీరు వృధాగా వెళుతున్నట్లైతే కార్యాలయ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు .మంచినీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సమస్యను పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు భయపడే వ్యక్తిని కాను

- ఎవరిని అడిగి హామీలిచ్చారు?
- మోడీ ప్రభుత్వం డబ్బులిస్తేనే అభివృద్ధి చేస్తామని చెప్పారా?
- ప్రాజెక్టులను అడ్డుకున్నట్లు నిరూపించే దమ్ము సిఎం రేవంత్‌కు ఉందా?
- మెట్రో కోసం వారి వద్ద ఒక్క పైసా లేదు..
- కానీ నెపం మాపైన నెడుతున్నారు
- సిఎం రేవంత్‌పై విరుచుకుపడిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి27(వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మమ్మ ల్ని అడిగి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారా? అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బీ జేపీ ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారా.. ప్రాజెక్టులకు రూపకల్పన చే శారా? రాష్ట్రాలు ఇలా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. లేనిది ఉన్నట్టుగా చెప్పడం అలవాటైందని, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అనేక ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు వివిధ విభాగాలతో మాట్లాడి ఉత్తరాలు రాస్తూ అభివృద్ధి పనులు జరిగేలా చూస్తున్నానని, బెదిరింపు రాజకీయాలు చేస్తే ఎవ రు భయపడేవారు లేరని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గురువారం స్పందించారు. రేవంత్ రెడ్డి మాటలను నమ్మేవారు ఎవరూ లేరని, అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని నమ్మి ఇపుడు ఆయన ఎలాంటి గాలి మాటలు మాట్లాడుతారో ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. నేనేం ఆయన, కాంగ్రెస్ పార్టీ దయా



దాక్షిణ్యాలతో పార్లమెంట్ లోకి రాలేదు..నేను తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీని. రేవంత్ మాటలకు నేను జవాబుదారీని కాదు. ముఖ్యంగా ఒక్క విషయంలో అయినా ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే నేను ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్టు నిరూపించాలని సవాలు చేస్తున్నానని అన్నారు. చేతకాని ముఖ్యమంత్రి, దమ్ము లేని ముఖ్యమంత్రి, మాటలు చెప్పి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తే ఎలాంటి ఆర్థిక ప్రణాళిక చేస్తారో కూడా ఓ కార్యాచరణ లేదని, మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎలా డబ్బులు తెచుకుంటారో కూడా ఆయనకు ఓ క్లారిటీ లేదన్నారు. ఇటీవలే ప్రాజెక్టును కేంద్రానికి పంపారని, అది అన్ని మినిస్ట్రీలకు సర్క్యులేట్ చేయాల్సి ఉంటుందని, ఏదో ఇలా పంపగానే అలా అయిపోదు.

దానికో సిస్టం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఎలాంటి అవగాహన లేకుండా దుందుడుకుగా మాట్లాడుతున్నారని చెప్పారు. బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్‌కు తాను భయపడే వ్యక్తిని కాదని సీఎం రేవంత్ రెడ్డి పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్ అంటూ సీఎం రేవంత్ కామెంట్ చేశారు. కేసీఆర్ కోసమే కిషన్‌రెడ్డి పని చేస్తున్నారని, మెట్రో సహా ఇతర ప్రాజెక్టులను పూర్తి చేస్తే తనకు పేరుస్తుందనే కేంద్ర కేబినెట్‌లో అడ్డుకుంటున్నారని మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. తెలంగాణ కు సీఎం రేవంతా లేకపోతే నేనా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గాలి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్ కు తాను భయపడే వ్యక్తిని కాదని కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రాజెక్టులను అడ్డుకున్నట్లుగా నిరూపించే దమ్ము రేవంత్‌కు ఉందా అని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, కానీ నెపం నాపై నెడుతున్నారని ఆరోపించారు. రేవంత్ సీఎం కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని కిషన్ రెడ్డి అన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా డైట్ కాలేజ్ వద్ద బీజేపీ పార్టీ బూత్ సెంటర్ ఏర్పాటు

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):**
టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా గురువారం నల్లగొండ లోని డైట్ కాలేజీ వద్ద బీజేపీ పార్టీ తరపున ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ సెంటర్ లో పాల్గొన్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్ బీజేపీ పార్టీ నల్లగొండ జిల్లా కన్వీనర్ లోకనబోయిన రమణ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎల్ సీ ఎలక్షన్ కో ఆర్డినేటర్ నూకల వెంకట్ నారాయణ రెడ్డి, బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొతే పాక లింగ స్వామి, జిల్లా కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, ఎంఎల్ సీ నల్లగొండ నియోజకవర్గం కో కన్వీనర్ మంగిలిపల్లి కిషన్, పాశం శ్రీనివాస్ రెడ్డి, రూపం లింగ స్వామి, జక్కలి రాజు, హైమవతి, ఎం డీ జావేద్,అయ్యప్ప, అనుదీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27.(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా హిందూ ఫౌండేషన్ కార్యాలయంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు .జిల్లా అధ్యక్షురాలు ఉమాభారతి ఆధ్వర్యంలో




జరిపిన ఈ కార్యక్రమంలో చైర్మన్ రమేష్ నేత పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారు చేసిన సేవలను కొనియాడారు.
ఈ కార్యక్రమంలో హిందూ ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి నగేష్ నారీదళ సభ్యులు అక్కెనపల్లి రేణుక, పగిళ్ల పద్మ, గుర్రం జయ, దేవులపల్లి జ్యోతి కాటేగర్ సరిత, కొంపెల్లి రేణుక, ఆమని, గండమళ్ళ దివ్య, కటకం మంజులలు పాల్గొన్నారు.

## నాంపల్లిలో ప్రశాంతంగా పోలింగ్

### నాంపల్లిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఉపాధ్యాయులు...

**నాంపల్లి ఫిబ్రవరి 27 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మొత్తం నాంపల్లి



మండలంలో 33 ఓట్లు ఉండగా అందులో 29 పురుషులు 4 మహిళలు ఉండగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ కేంద్రాన్ని చండూర్ ఆర్డీవో శ్రీదేవి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఎన్నికల సరళిని తెలుసుకున్నారు ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగాకుండా జాగ్రత్తలు వహించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. స్థానిక తాసిల్దార్ దేవా సింగ్ ఆర్ ఐ దయాకర్ రెడ్డిలు పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు



**ఎస్ ఎల్ బి సి టర్నల్ వన్ దోమల పెంట సమీపంలో జరిగిన ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించడానికి వెళ్తున్న మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గార్లకు స్వాగతం పలుకుతున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్**

**- దేవరకొండ ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య):**







# ప్రశాంతంగా ముగిసిన శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికల ప్రక్రియ

## స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ

### -జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నలగొండ బ్యూరో, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):**
వరంగల్- ఖమ్మం- నల్లగొండ శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పి గురువారం తెలిపారు.
ఆర్జాలబాయి పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన వెర్ హౌస్ గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర దాదాపు 100 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని అన్నారు.
స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, టి.యస్.యస్.పి సిబ్బంది స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటూ, CCTV కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు. వీరందరూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు విధులు నిర్వహించనున్నారని, స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ 24Х7 విధులు నిర్వహించనున్నారని తెలిపారు.









# వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

### జిల్లా కలెక్టర్ & వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27.(వార్త వేదిక సూర్య):**
వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ మరియు వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు .
గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన తర్వాత జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల, సెయింట్ అల్ఫాన్సస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేకాక పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు,పోలింగ్ నమోదు, తదితర విషయాలను పరిశీలించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలోకి వచ్చే 12 జిల్లాల పోలింగ్ సరళిని పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అన్ని జిల్లాల పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని



సాంకేతికంగా పర్యవేక్షించడం జరిగిందని, సాంకేతికత వల్ల ఇది చాలా సులభం అయిందని తెలిపారు.
తనతో పాటు, అదనపు కలెక్టర్ ,ఏ ఆర్ ఓ, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, వారి ఏ ఆర్ ఓ లు ఇతర బృందాలు పూర్తిగా సహకారం అందించి సమన్వయంతో పని చేయడం జరిగిందని తెలిపారు. 12 జిల్లాల పరిధిలో ఎం ఎల్ సి ఎన్నికలు జరగడం తమకు సవాల్ గా ఉన్నప్పటికీ అందరి సహకారంతో ఎన్నికలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల. లెక్కింపు కు సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావివద్ద ఉన్న గోదాములో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ,స్ట్రాంగ్ రూమ్ వద్ద ఎస్కార్ట్ ఏర్పాటు ,బందోబస్తును ఏర్పాటు చేశామని ,మార్చి 3 న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ జరగనుందని ఆమె తెలిపారు.
వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా నియోజక వర్గ వ్యాప్తంగా ఉదయం 10 గంటలకు 16.78% ఓట్లు నమోదు కాగా ,మధ్యాహ్నం 12 గంటలకు 48.68% ,2 గంటలకు 76.33% పోలింగ్ ముగిసే 4 గంటల సమయానికి 93.55% ఓట్లు నమోదయ్యాయి.
కాగా నల్గొండ జిల్లా వరకు మాత్రమే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించినట్లయితే ఉదయం 10 గంటలకు 20.31%,మధ్యాహ్నం 12 గంటలకు 55.48% ,మధ్యాహ్నం 2:00కు 80.61 శాతం, సాయంత్రం 4 గంటలకు 94.6% ఓట్లు పోలయ్యాయి.అదనపు కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏ ఆర్ ఓ జె. శ్రీనివాస్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

### డిగ్రీ విద్యార్థి కొండా సిద్దార్థ చదువు పూర్తి చేయడానికి

# ఎన్ఆర్ఐ డా. అతికం గిరి 75 వేల రూపాయల ఆర్థిక సహాయం

### డా.గిరి కేజీ కేఎస్ ప్రత్యేక అభినందనలు

**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27. (వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా గుట్టకింది అన్నారం గ్రామానికి చెందిన కొండా సిద్ధార్థ , తన డిగ్రీ పూర్తి చేయడానికి ఫైనల్ ఇయర్ ఫీ 75 వేల రూపాయలు చెల్లించాల్సి ఉంది, వారి ఇంటి ఆర్థిక ఇబ్బందుల వల్ల కట్టలేని పరిస్థితుల్లో వారి తండ్రి కొండా వెంకన్న కన(కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) ను సంప్రదించడం జరిగినది, ఇట్టి విషయాన్ని కానా వారు పరిశీలించి , వారి సభ్యులకు తెలియజేయగా, డా గిరి ముందుకు వచ్చి తన సొంత నిధులతో




పిల్లవాడి భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం లేకుండా డిగ్రీ పూర్తి చేసేలా లొయోల అకాడమీ వారితో మాట్లాడి 75 వేల రూపాయల చెక్కునుఅతికం గిరి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ కార్యక్రమం లో స్థానిక KANA వాలంటీర్లు నాతి గణేష , నాతి పాండు , నల్గొండ జిల్లా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చోగాని సీతారాములు గారు కొండా అనురాధ పాల్గొన్నారు. డా గిరిని, మరియు కానావారు చేస్తున్న సేవలను కొనియాడుతూ వారిని కేజీ కేఎస్ తరపున అభినందనలు తెలియజేశారు. వారి తల్లితండ్రులు సిద్దార్థ చదువు పూర్తి చేయడానికి సహకరించిన డాక్టర్ గిరికి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.



అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సోల్లేటి గోవర్ధనాచారి
యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.
9848246781
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183







## విద్యార్థులు చదువుతో పాటు
# క్రీడల్లో రాణించాలి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని బహుమతుల పాటలు విగ్నేష్, అనిల్ పిలుపునిచ్చారు. మహాశివరాత్రి సందర్భంగా తంగడపల్లి గ్రామంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. మొదటి బహుమతిగా గెలుపొందిన ఆర్ ఎస్ ఫాలోవర్స్ కు ధాత పెద్దిగారి విగ్నేష్ రూ. 11,111 లు, ద్వితీయ బహుమతి గెలుపొందిన స్వామి వివేకానంద యూత్ కు దాత పోలోజు అనిల్ రూ. 5,555 లు, షీల్డ్ కప్స్ అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని కలగజేస్థాయని, చదువులలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కు సహకరించిన దాతలు కొయ్యడ శేఖర్ గౌడ్, గట్టు మొగులయ్య, కంచర్ల సాయిలు, బొల్లమోని శ్రీకాంత్ , వర్కాల శ్రీకాంత్, కొలుకులపల్లి రాజశేఖర్, రెడ్డమోని శివ, వాలీబాల్ క్రీడాకారులు బొల్లమోని గణేష్, అన్నమోని వినయ్, గట్టు సాయి, గంగాపురం ప్రవీణ్, గట్టు సందీప్, గట్టు భాను, పోలోజు శ్రవణ్, సిలివేరు చంద్రకాంత్, రవి, శివ, శ్రీనివాస్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాటి రామచంద్రం వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ చైర్మన్ తాటి రామచంద్రం ప్రథమ వర్ధంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ



నాయకులు పట్టణంలోని రాజీవ్ స్మారక భవనంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రామచంద్రం చేసిన కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖయ్యూం, సామకూర రాజయ్య, సురివి నరసింహ, బొడిగె బాలకృష్ణ, షేక్ జానీ బాబు, చెరుకు లింగస్వామి, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇసుక వేలంపాట

**చౌటుప్పల్,ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** అక్రమంగా తరలిస్తున్న సమయంలో అధికారులు సీజ్ చేసిన 272 మార్చి ఒకటోన వేలంపాట వెయ్యనున్నట్టు చౌటుప్పల్ తహసిల్దార్ హరికృష్ణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు టన్నుకు 600 రూపాయలు నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు ఎవరైనా ఆసక్తి కలవారు మార్చి 1 తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం వేలంపాట నిర్వహించబడుతుంది అన్నారు ఈ వేలం పాటలో ఆసక్తి గలవారులో పాల్గొని పాట పాడాల్సిందిగా కోరారు. వేలం పాటలో పొందిన వారు తమ సొంత ఖర్చులతో ఇసుకను తీసుకుపోవాలని ఆయన సూచించారు.

## అంగరంగ వైభవంగా అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక గాంధీ పార్క్ లో శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ ఉప్పల కృష్ణ దంపతులు స్థానిక గాంధీ పార్క్లో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం వేడుకలు మహోత్సవం ఎంతో కన్నుల పండుగ కార్యక్రమం నిర్వహించారు.





శివరాత్రి సందర్భంగా ఈ కళ్యాణ మహోత్స వాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కళ్యాణ మహోత్సవములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, బొబ్బిళ్ళ మురళి, చింతల దామోదర్ రెడ్డి దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి మోగదాల రమేష్ గౌడ్ బొడిగె బాలకృష్ణ సూర్య నరసింహ గౌడ్ సాందగల సతీష్ గౌడ్ దాడి సురేందర్ రెడ్డి తాడూరు పరమేష్ పిడుగు రమేష్ గౌడ్ ముత్యాల భూపాల్ రెడ్డి మంచి కంటి భాస్కర్ ఘోషకి నరసింహ గుర్రం వెంకటేశం వర్గాల రవి బడుగు లక్ష్మయ్య బడుగు మాణిక్యం బడుగు శ్రీరాములు కొసనం రాంరెడ్డి కాసుల రఘు మరియు పుర ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా
# చింతకుంట్ల గ్రామంలో కబడ్డీ పోటీలు

**దేవరకొండ ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవాలతో మహాశివరాత్రి ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది.

ఆర్గనైజర్లు కావట్టి వెంకటేష్ యాదవ్, వెంకటాచారి, బొంత వేణు టీం మొదటి బహుమతి 3000 రూపాయలు రెండవ బహుమతి శ్రీశైలం టీం 2000 రూపాయలు ఈ ప్రైజ్ మనీ బచ్చనమొని జోగయ్య యాదవ్ ఇవ్వడం జరిగింది కబడ్డీ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి షీల్డ్ దాత పంది హరికృష్ణ ఇవ్వడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శీను, శవ వెంకటయ్య, ఆంజనేయులు, శ్రీరాములు, రామకృష్ణ, అనిల్, ఎల్లయ్య, కృష్ణ, వెంకటయ్య, సైదులు, వినోద్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు కార్యక్రమంలో





## ప్రధాని మోదీ డైరెక్షన్‌లో
# సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కల్వకుంట్ల కుటుంబం అంటే కట్టుబాట్లతో కూడిన కుటుంబం. మేము ఎప్పుడూ ప్రొటొకాల్ ను ఉల్లంఘించ లేదు. కానీ రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు రాజ్యాంగేత శక్తులుగా వ్యవహరిస్తున్నారు.

ప్రధానిని కలిసిన తర్వాత తన సోదరుడు తిరుపతి రెడ్డి తన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అని సీఎం చెప్పు కున్నారు. పార్టీ పరంగా ఇన్ చార్జి అయితే మాకు ఇబ్బంది లేదు. కానీ అధికారిక సమావేశాల్లో ఎందుకు పాల్గొంటున్నారు. తిరుపతి రెడ్డికి కలెక్టర్ ఎందుకు ఎదురెళ్లి స్వాగతం చెబుతున్నారు? రాజ్యాంగేతర శక్తులను ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నట్లు కదా మా కుటుంబంలో అధికారికంగా, రాజ్యాంగబద్ధంగా ఎన్నికల్లో ఎన్నికయ్యి ప్రజాసేవ చేస్తున్నాం.

ముఖ్యమంత్రి సోదరులు ఇష్టారీతినా వ్యవహరిస్తున్నారు. గుమ్మడి నర్సయ్య వంటి మహోన్నతమైన వ్యక్తిని గేటు బయట నిలబెట్టి రేవంత్ రెడ్డి అహంకారాన్ని ప్రదర్శించారు. తెలంగాణ ప్రజలకు రక్షణ కవచంగా ఉన్న కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలన్నది సీఎం దురాలోచన. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి తెలంగాణకు రక్షణకవచంగా ఉన్న బీఆర్ఎస్ పై కుట్రలు చేస్తున్నాయి.

న్యాయవాది సంజీవ రెడ్డి కోర్టులో వాదిస్తూ అందరి ముందే ఆరు నెలల క్రితమే గుండె పోటుతో మరణించారు. భూపాలపల్లిలో భూతగాదాల వల్లనే హత్య జరిగినట్లు జిల్లా ఎస్పీ చెప్పారు. దుబాయ్ లో ఒక వ్యక్తి నిద్రలోనే చనిపోయారని పత్రికల్లోనే వచ్చింది. రేవంత్ రెడ్డి అంతులేని అబద్ధాలు చెబుతున్నారు.

నెలకు రూ.6500 కోట్ల వడ్డీ కడుతున్నామని అబద్దాలు చెబుతున్న సీఎం. కాగ్ నివేదిక ప్రకారం ఏ నెల కూడా 2600 కోట్లకు మించి వడ్డీ కట్టలేదు. మరి 6500 కోట్లు కడుతున్నామని సీఎం ఎందుకు అబద్దాలు చెబుతున్నారు? అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం ఇప్పుడైనా నిజాలు చెప్పాలి. రాష్ట్ర ఆదాయంపై కూడా రేవంత్ రెడ్డి తప్పుడు లెక్కలు చెబుతున్నారు.

ప్రతీ నెల 18 వేల కోట్ల ఆదాయం వస్తున్నదని సీఎం చెబుతున్నారు. కానీ కాగ్ ప్రకారం 12 వేల కోట్లకు మించి ఈ ఏడాది ఆదాయం రాలేదు. మరి ఈ అబద్ధపు లెక్కలు ఎందుకు చెప్తున్నట్లు? ఎవరిని మభ్య పెట్టడానికి చెబుతున్నారు? ఆదాయం పడిపోవడానికి ప్రధాన కారణం హైడ్రా. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 18 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ హైడ్రా విధ్వంసం వల్ల దాని ద్వారా ఆదాయం 5800 కోట్లకు పడిపోయింది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని సర్వనాశనం చేసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.


ప్రధాన మంత్రిని కలిసిన ముఖ్యమంత్రి కొత్త విషయాలపై వినతులు ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్బీసీ పనులే జరగలేదని సీఎం పచ్చి అబద్దాలు చెబుతున్నారు. కేసీఆర్ విశాల హృదయం తెలవాలంటే ఎస్ఎల్బీసీ విషయంలో అర్థమవుతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఈ ప్రాజెక్టుపై కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్ విషయంలో అప్పటి ప్రతిపక్ష నేత జానా రెడ్డిని ముందుపెట్టి కాంట్రాక్టరుకు 100 కోట్లు అడ్వాన్స్ ఇచ్చారు కేసీఆర్. కరోనా తర్వాత కాంట్రాక్టరు పనులు చేపట్టలేమంటే మళ్లీ 100 కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు 30 ఏళ్లలో ఈ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు 3340 కోట్లు కానీ కేవలం 10 ఏళ్లలో కేసీఆర్ పెట్టిన ఖర్చు 3890 కోట్లు ఇంత ఖర్చు పెట్టి 11 కీమీ మేర టన్నెల్ తవ్వి చేస్తే ముఖ్యమంత్రి అబద్దాలు చెబుతున్నారు

సొంత జిల్లాలో సొంత ఊరు పక్కన విపత్తు జరిగితే పట్టించుకోకుండా సీఎం ఢిల్లీ వెళ్లారు. 8 మంది ప్రాణాలు చిక్కుకుంటే ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ఉత్తరాఖండ్‌లో టన్నెల్‌లో కార్మికులు చిక్కు కుంటే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్లి వాళ్లు ప్రాణాలతో బయటపడేవరకు అక్కడే ఉన్నారు. కానీ మన ముఖ్య మంత్రికి దేని మీదా సోయి లేదు. రాష్ట్రానికి సంబం ధించి పార్లమెంటులో ప్రధాని అడగరు. ఇక్కడ ముఖ్యమంత్రి అడగరు.

ప్రధానిని కలిసిన రేవంత్ రెడ్డి పాత వినతులను కొత్తగా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే పరిస్థితి లేదు. ఐరన్ లెగ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నాలుగు ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటికీ అతీగతీ లేదు. ఖమ్మం జిల్లాలో పెద్దవాగు మీద మొత్తం ప్రాజెక్టు కొట్టుకుపోతే ప్రభుత్వం స్పందించలేదు. మెఘా కృష్ణా రెడ్డి కడుతున్న ప్రాజెక్టుల గురించి మాట్లావద్దన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు.

సుంకిశాల ప్రాజెక్టు మీద ఒకరు ఆర్టీఐ వేస్తే దేశ భద్రతకు సంబంధించిన విషయం కాబట్టి జవాబు ఇవ్వమని ప్రభుత్వం చెప్పింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు ముఖ్యమా? కాంట్రాక్టర్లు ముఖ్యమా ? ప్రధానిని కలిసిన వెంటనే బీఆర్ఎస్ పని ఖతమని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికారు.మరి వీటన్నింటికి మా కుటుంబానికి, మా పార్టీకి సంబంధం ఏంటి ? ఇది కేసీఆర్ పై, బీఆర్ఎస్ పార్టీపై సీఎం కుట్ర పన్నడమే కానీ మరొకటి కాదు. సంబంధం లేని సంఘటనల గురించి ప్రధానిని కలిసిన తర్వాత సీఎం మాట్లాడారు దీన్ని బట్టే కుట్ర జరుగుతున్నట్లు అర్థమవుతున్నది.



## రెవ చిలక సుధాకర్ రావుకి గౌరవ డాక్టరేట్

**మోటకొండూరు, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** మోట కొండూర్ మండలానికి చెందిన పాస్టర్ . రెవ.చిలక సుధాకర్ రావు కి ఏసీఈ డయాసిస్ ఇంటర్నేషనల్ కొత్తపేట్ హైదరాబాద్ వారిచే హెూలీ బైబిల్ కి సంబంధించిన డాక్టరేట్ ప్రధానం చేశారు బైబిల్ లోని వివిధ అంశాలపై బిషప్. డా. సుంచు ప్రకాష్ రావు పర్యవేక్షణలో ఈ పీ.హెచ్ .డీ పూర్తి చేయడం జరిగింది. ఆంగ్లికన్ క్లర్జీ ఎపిస్కోపల్ ఆఫ్ డైసిస్ వారు గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగాలిరెవ.డాక్టర్ .చిలక సుధాకర్ రావుకి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, ఇతర పాస్టర్లు శుభా కాంక్షలు తెలియజేశారు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సిరబోయిన మల్లేష్ యాదవ్

**మోటకొండూరు,ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సిరబోయిన మల్లేష్ యాదవ్ ను నియమిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ కోసం చాలా ఏండ్లు గా పార్టీ కోసం కృషి చేసిన ఆయనకు పార్టీలో ఉన్నత స్థానం కల్పించడంతో మండల కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తన ఎన్నిక కు సహకరించిన మధుయాష్కీ గౌడ్ కి జిల్లా మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యే లకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు దన్యవాదాలు తెలుపుతూ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ లు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం సి ఎం రేవంత్ రెడ్డి 42 శాతం బిసిలకు రిజర్వేషన్ ఎస్సీ వర్గకరణ అమలు తీరును ప్రజల్లోకి తీసుకెల్లి పార్టీ కోసం పని చేస్తానని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ అన్నారు.



## మారుతి మందిరంలో మహాశివరాత్రి పర్వదినం

**నల్గొండ టౌన్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలోని ముషంపల్లి రోడ్ లోని మారుతి మందిరంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రాతకాలంలోనే శివాభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేతాపురం శ్రీ సీతారామ భజన మండలి వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వ



హించి, రాత్ర లింగోద్భవం సందర్భంగ వైభవముగా పర్వాన్నం తో అభిషేకము చేసి,భక్తిశ్రద్ధలతో కష్టాలను తొలగించమని పరమశివుడిని వేడుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శ్రీ ముదివర్తి లక్ష్మీవర ప్రసాద్,ఆలయ నిర్వాహకులు శ్రీ కంచర్ల భాస్కర్ రెడ్డి,మంత్రవది శ్రవణ్ కుమార్,గున్రెడ్డి సోమ శేఖర్ రెడ్డి, పాల్వాయి యాదగిరి రెడ్డి, వట్టికోట కృష్ణయ్య,దుద్యాల ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి,మైలా మురళీధర్ రెడ్డి,దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, మైలా రమణారెడ్డి, కంచర్ల మణెమ్మ, నామాల నీరజ, షీలా, కళావతి, మానస, కల్పన, భజన మండలి అధ్యక్షులు గంగుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కూటాల నారాయణ రెడ్డి, వాయిద్య సహకారం వాసిరెడ్డి రామిరెడ్డి సమస్త భక్తుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని వైభవముగా చేపట్టారు.

## మా చిన్న పరిశ్రమలు బతకాలంటే
# సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న



కోలిండియా మరియు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.

సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం. సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖర రావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183



## వెంచ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రీమియర్‌గా 'ది ఐ'

ప్రఖ్యాత భారతీయ నటి శ్రుతి హాసన్ డాఫ్నే ష్మోన్ దర్శకత్వం వహించిన స్కైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఐ'తో గ్లోబల్ ఆడియెన్స్‌కు పరిచయం కాబోతోన్నారు. ఫిబ్రవరి 27 నుండి మార్చి 2, 2025 వరకు జరిగే హర్రర్, స్కెన్స్ ఫిక్షన్, ఫాంటసీ చిత్రాలను 5వ వెంచ్ ఫిల్మ్ ఫెస్టివల్ గ్రాండ్‌గా జరగబోతోంది. ఈ ఈవెంట్ ప్రారంభ ఫీచర్‌గా 'ది ఐ' చిత్రం ఇండియా తరుపున ప్రీమియర్ కానుంది. దయానా (శృతి హాసన్) తన భర్త ఫెలిక్స్ (మార్క్ రౌలీ) కోసం చేసే ప్రయాణమే ఈ 'ది ఐ'. చనిపోయిన తన భర్తను మళ్లీ తిరిగి తీసుకు వచ్చేందుకు వచ్చే ప్రయత్నాలు ఎంతో ఆసక్తిగా ఉండబోతోన్నాయని టీజర్ చూస్తేనే అర్థం అవుతోంది. తన భర్తను వెనక్కి తిరిగి తెచ్చుకునేందుకు భార్య చేసి త్యాగాలు ఏంటి? ప్రయత్నాలు ఏంటి? అన్నది ఆసక్తికరంగా మారింది.

గ్రీస్, ఏథెన్స్, కోర్ఫులోని అందమ్కైన లొకేషన్‌లో చిత్రీకరించిన సీన్లు ఆడియెన్స్‌ను మెప్పించేలా ఉన్నాయి. 2023లో లండన్ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో, గ్రీక్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'ది ఐ'ని ప్రదర్శించిన తర్వాత ప్రాజెక్ట్‌పై అందరిలోనూ మరింతగా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శృతి హాసన్ మాట్లాడుతూ.. 'స్కైకలాజికల్ థ్రిల్లర్‌లు ఎప్పుడూ నన్ను ఆకర్షిస్తూనే ఉంటాయి. మానవ భావోద్వేగాలు, దుఃఖం, అతీంద్రియ శక్తులు వంటి కాన్సెప్ట్‌లతో తీసే సినిమాలంటే నాకు చాలా ఇష్టం. మొత్తం మహిళల నేతృత్వంలోని ప్రొడక్షన్ హౌస్‌లో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించడం విశేషం. చలనచిత్ర పరిశ్రమలో మహిళలకు మద్దతు ఇవ్వాలనే నా అభిరుచికి అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ ఉంటుంది' అని అన్నారు.

## అబ్సెషన్ మూవీ పోస్టర్ లాంచ్



న్యూ విజన్ సెల్యూలైడ్స్ బ్యానర్ పై రవి నాలమ్ నిర్మిస్తున్న తాజా చిత్రం అబ్సెషన్ టైటిల్, పోస్టర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. ఈ చిత్రాన్ని రాకేష్ శ్రీపాద దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్నట్లు పోస్టర్ చూస్తుంటే అర్థం అవుతుంది. టైటిల్ పోస్టర్ ను ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ చేతుల మీదుగా అవిష్కరించారు. పోస్టర్ లాంచ్ చేసిన అనంతరం మూవీ యూనిట్ తో గణేష్ మాస్టర్ మాట్లాడారు. అబ్సెషన్ టైటిల్ చాలా కొత్తగా ఉందని, హాలీవుడ్ పేరును తలపించేలా ఉందని, పేరు మాత్రమే కాకుండా పోస్టర్ కూడా అలానే ఉందని పేర్కొన్నారు. అనీష్ రాజ్ దేశ్ ముఖ్ అందించే సాంగ్స్ కచ్చితంగా బాగుంటాయని, త్వరగా పాటలు పూర్తి అయితే వినాలని ఉందని అన్నారు. డైరెక్టర్ రాకేష్ శ్రీపాద విజన్ ఎలా ఉంటుందో ఒక పోస్టర్ తోటే చెప్పారు అని తెలిపారు. సినిమాను అద్భుతంగా తెరకెక్కించి మంచి విజయం సాధించాలని గణేష్ మాస్టర్ పేర్కొన్నారు.

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం లక్కీ భాస్కర్. సితార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. అక్టోబర్ 31, 2024 న విడుదలైన థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందింది. బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపించిన లక్కీ భాస్కర్, దుల్కర్ సల్మాన్ కెరీర్ లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. తాజాగా ఈ చిత్రం మరో చరిత్ర సృష్టించింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో లక్కీ భాస్కర్ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు బ్రహ్మరథం పడుతున్నారు. దాంతో నెట్‌ఫ్లిక్స్‌లో వరుసగా 13 వారాల పాటు ట్రెండ్ అయిన మొదటి దక్షిణ భారతీయ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కట్టిపడేసే కథా కథనాలు, నటీనటుల అద్భుత నటన, సాంకేతిక నిపుణుల పనితీరు.. ఇలా అన్నీ తోడై లక్కీ భాస్కర్ ను గొప్ప చిత్రంగా నిలిపాయి. అందుకే అప్పుడు థియేటర్లలో, ఇప్పుడు ఓటీటీలో ఈ స్థాయి స్పందన లభిస్తోంది. ఈ చిత్రం యొక్క వైవిధ్యమైన కథాంశం, భాషతో సంబంధం లేకుండా అందరి మన్ననలు పొందుతోంది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం కథకి ప్రాణం పోసింది. ఇక భాస్కర్ పాత్రలో ఒదిగిపోయిన దుల్కర్ సల్మాన్, తన అత్యుత్తమ నటనతో సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళారు.



## చరిత్ర సృష్టించిన లక్కీ భాస్కర్



## ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల జూన్ 20న 'కుబేర'

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ 'కుబేర' మేకర్స్ రిలీజ్ డేట్ లాక్ చేశారు. కుబేర జూన్ 20, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న, జిమ్ సర్భ్‌లతో కూడిన అద్భుతమైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలుస్తుందని హామీ ఇస్తోంది.


క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్‌తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్ గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్ నాగార్జున, ధనుష్‌లను ఇంటెన్స్ ఎక్స్ప్రెషన్స్ తో అద్భుతంగా ప్రజెంట్ చేసింది, జిమ్ సర్భ్ బ్యాక్ డ్రాప్ లో నిలబడి ఉండడం ఇంట్రెస్టింగ్ గా ఉంది. సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందన తో అంచనాలను పెంచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌విసిఎల్‌ఎల్‌పి పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు.

## రాజా దుస్సా దర్శకత్వంలో 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'



తెలుగు సినిమా ఇండస్ట్రీ లోనే తొలి ప్రయత్నంగా, దేశముదురు హీరోయిన్ హన్సిక మోత్వాని లీడ్ రోల్ గా "105 మినిట్స్" అనే సింగిల్ షాట్, సింగిల్ క్యారెక్టర్ మూవీతో ఒక వినూత్న ప్రయోగం చేసిన దర్శకుడు రాజా దుస్సా, ఇప్పుడు తన తదుపరి చిత్రంగా తెలంగాణ యాస భాష నేపథ్యంలో " అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే " అంటూ పూర్తి వినోదాత్మకమైన చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాని " శ్రీ రామకృష్ణ సినిమా " బ్యానర్ లో గాలి కృష్ణ నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా నాంపల్లి సోమాచారి, అలూరి రాజిరెడ్డి , రూప కిరణ్ గంజి వ్యవహరిస్తున్నారు. ఈ కథ విషయానికి వస్తే 1980లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వరంగల్ జిల్లాలో జరిగిన ఒక యదార్థ సంఘటనను తీసుకొని ఈ చిత్రాన్నిపూర్తి వినోదాత్మకంగా రూపొందిస్తున్నామని దర్శకుడు రాజా దుస్సా వెల్లడించారు. ఈ చిత్రానికి కెమెరామెన్ గా వేణు మురళీధర్.వి, ఎక్జుక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కార్తికేయ శ్రీనివాస్ (వాసు) పని చేస్తున్నారు. నటినటుల్ని మిగతా సాంకేతికవర్గాన్ని త్వరలోనే తెలియజేస్తామని చిత్రం యూనిట్ తెలిపింది.

## చైనాలో ఎంబిబిఎస్ చేయక తప్పలేదు



ప్రొఫెషనల్ గా ఒకటి చేసి సినిమాల మీద ఆసక్తితో వెండితెరకు పరిచయమయ్యే వారు చాలామంది ఉంటారు. ముఖ్యంగా డాక్టర్ అవుదామని కొందరు యాక్టర్ అవుతారు కానీ ఈమధ్య చాలా మంది డాక్టర్ అయ్యి కూడా యాక్టర్ అవుతున్నారు. హీరోయిన్స్ అంతా ఎక్కువగా డాక్టర్ కోర్స్ చేస్తూ సినిమాల్లోకి వస్తున్నారు. కొందరు రెండిటినీ ఒకేసారి చేస్తున్న వారు ఉన్నారు. మన స్టార్ హీరోయిన్స్ సాయి పల్లవి, శ్రీలీల కూడా ఓ పక్క డాక్టర్ చదువుతూ సినిమాలు చేస్తున్నారు. ఐతే ఈమధ్య తెలుగు సినిమాల్లో తరచు కనిపిస్తున్న ఒక హీరోయిన్ కూడా ఎంబిబిఎస్ చేసి సినిమాల్లోకి ఎంటర్ అయ్యింది. నటిగా తనని తాను ప్రూవ్ చేసుకునేందుకు ఎలాంటి పాత్రలు వచ్చినా చేస్తూ వస్తుంది కామాక్షి భాస్కర్ల. సినిమా పట్ల ఆమెకు ఉన్న అంకితభావం ఎలాంటిదో ఆమె చేస్తున్న పాత్రలు అందుకు ఆమె తీసుకుంటున్న కేర్ చూస్తే తెలుస్తుంది. పొలిమేర సీరీస్ లతో మెప్పిస్తున్న అమ్మడు వరుస సినిమాలతో బిజీగా ఉంది. కామాక్షి భాస్కర్ల రీసెంట్ గా తన ఎంబిబిఎస్ విషయాలను పంచుకుంది. చైనాలో ఎంబిబిఎస్ చేస్తున్న టైం లో అక్కడ ఏది దొరికితే అది తినేశానని అన్నది కామాక్షి. ఎక్కడికి వెళ్లినా అక్కడ వారు ఏం తింటారో అది తినేయడం అలవాటని. చైనాలో గ్రీనరీ అసలు ఉండదు. కూరగాయలు కూడా దొరకవు. అందుకే అక్కడ జీవులను చంపి తింటారు. ఆ టైం లోనే తనకు తేళ్లు, బొద్దింకలు తినడం అలవాటైందని అన్నారు.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**